RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ  సంపుటి : 13  సంచిక : 213  ఆదివారం, డిసెంబర్ 14 2025,  పేజీలు - 8  వెల : 3/-




# హైదరాబాద్‌లో మెస్సీ సందడి

## ఫలక్‌నుమా ప్యాలెస్‌లో మీట్ అండ్ గ్రీట్‌లో పాల్గొన్న ఫుట్‌బాల్ దిగ్గజం

**హైదరాబాద్ :** ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ తొలిసారి భారత గడ్డపై అడుగుపెట్టడంతో హైదరాబాద్‌లో క్రీడాభిమానుల ఉత్సాహం ఉప్పెనలా మారింది. టూర్ ఆఫ్ ఇండియా'లో భాగంగా మెస్సీ పర్యటన, ముఖ్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో ఆయన భేటీ, ఉప్పల్ స్టేడియంలో జరగబోయే ప్రత్యేక కార్యక్రమాలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. శంషాబాద్‌లో ఘన స్వాగతం ఫలక్‌నుమాలో లంచ్ మీట్! సాయంత్రం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న మెస్సీకి అభిమానులు, నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఆయన నేరుగా నగరంలోని చారిత్రక ఫలక్‌నుమా ప్యాలెస్‌కు బయలుదేరారు. ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమంలో లియోనెల్ మెస్సీతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ కూడా పాల్గొన్నారు. ఈ అరుదైన భేటీ నగరంలో మెస్సీ పర్యటనకు మరింత రాజకీయ, క్రీడా ప్రాధాన్యతను తీసుకొచ్చింది. ఈ సమావేశం అనంతరం, ద ృష్టి అంతా ఇక ఉప్పల్ స్టేడియం వైపు మళ్లింది. ఉప్పల్ స్టేడియంలో స్నేహపూర్వక మ్యాచ్‌కు సర్వం సిద్ధం! మెస్సీ పర్యటనలో అత్యంత




ముఖ్యమైన, అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఘట్టం ఉప్పల్ స్టేడియంలో మొదలుకానుంది. 'ఫుట్‌బాల్ ఫ్రెండ్లీ మ్యాచ్' కోసం స్టేడియంలో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. మ్యాచ్‌తో పాటు నిర్వహించే ప్రధాన కార్యక్రమాల షెడ్యూల్ వివరాలు ఇలా ఉన్నాయి: అనంతరం తర్వాత ఫలక్‌నుమా ప్యాలెస్ నుంచి మెస్సి ఉప్పల్ స్టేడియానికి చేరుకు న్నారు. తొలుత 30 మంది చిన్నారులకు మెస్సి ఫుట్‌బాల్‌ట్రైనింగ్ ఇచ్చారు. అనంతరం అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా' కొనసాగింది. గోట్ కప్ పేరుతో ఉప్పల్ స్టేడియంలో ఎగ్జిబిషన్ ఫుట్‌బాల్ మ్యాచ్ జరిగింది. ఈ సందరరేగా మెస్సి, సీఎం రేవంత్ రెడ్డి జట్ల మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్ జరిగింది. సింగరేణి ఆర్ఆర్ టీమ్ తరఫున మైదానంలో దిగిన రేవంత్ రెడ్డి గోల్ కొట్టారు. మెస్సి రెండో గోల్స్ రాబట్టారు. మ్యాచ్ ప్రారంభానికి ముందు ఇరు జట్లతో కలిసి మెస్సి, రేవంత్ ఫొటోలు దిగారు. గ్యాలరీలో ఉన్న అభిమానులకు మెస్సి ఫుట్‌బాల్ కిక్ చేసి గిఫ్ట్‌గా ఇచ్చారు. రాహుల్ గాంధీతో పాటు ప్రియాంకగాంధీ కుమారుడు, కుమార్తె ఫుట్‌బాల్ మ్యాచ్‌ను వీక్షించారు.

# 70 అడుగుల మెస్సి విగ్రహం ఆవిష్కరణ

**కోల్‌కతా:** ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా' ప్రారం భమైంది. శనివా రం మెస్సి కోల్‌కతాకు చేరుకున్నాడు. ఆయనతో పాటు అతడి ఇంటర్ మియామీ జట్టు సహచరులు రోడ్రిగో డిపాల్, లూయిస్ సూవారెజ్ ఇండియాకు వచ్చారు. మెస్సిని చూడటా నికి అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. తాజాగా కోల్‌కతాలో 70 అడుగుల మెస్సి విగ్రహావిష్కరణ జరిగింది. ఉదయం లేక్‌టౌన్‌లో తన 70 అడుగుల



విగ్రహాన్ని బాలీవుడ్ నటుడు షారుక్ ఖాన్‌తో కలిసి మెస్సి వర్చువల్‌గా ఆవిష్కరించాడు. భద్రతా కారణాల రీత్యా అతడు అక్కడికి వెళ్లలేకపోయాడు. తర్వాత సాల్ట్‌లేక్ స్టేడియంలో జరిగే కార్యక్రమంలో టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీలను కలుస్తాడు. శనివారం కోల్‌కతాలో కార్యక్రమం ముగియగానే మెస్సి హైదరాబాద్ బయలుదేరతాడు. ఫలక్‌నుమా ప్యాలెస్‌లో జరిగే కార్యక్రమంలో పాల్గొంటాడు. ఆ తర్వాత గోట్ కప్ పేరుతో ఉప్పల్ స్టేడియంలో నిర్వహించే ఎగ్జిబిషన్ ఫుట్‌బాల్ మ్యాచ్‌లో ఆడతాడు. ఉప్పల్ స్టేడియంలో రాత్రి 7 గంటలకు మొదలయ్యే ఈ మ్యాచ్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా ఆడతారు. విగ్రహంపై మెస్సి సంతోషం..తన 70 అడుగుల భారీ విగ్రహంపై మెస్సీ ఎంతో సంతోషం వ్యక్తం చేసినట్లు పశ్చిమ బెంగాల్ మంత్రి, శ్రీభూమి స్పోర్టింగ్ క్లబ్ అధ్యక్షుడు సుజిత్ బోస్ తెలిపారు. ఈ 70 అడుగుల విగ్రహం ఫుట్‌బాల్ అభిమానులను ఆకట్టుకుంటోంది. ఫిఫా వరల్డ్‌కప్ ట్రోఫీని చేతబట్టుకున్న మెస్సీ రూపంలో ఈ విగ్రహాన్ని రూపొందించారు. 2022 ప్రపంచకప్ విజయానికి ఇది ప్రతీకగా నిలుస్తోంది.'మేం మెస్సి మేనేజర్‌తో సంప్రదింపులు జరుపుతూనే ఉన్నాం. ఈ విగ్రహ నిర్మాణానికి మెస్సి యాజమాన్యం ముందు అనుమతి ఇచ్చింది. ఈ విగ్రహంపై మెస్సి ఎంతో సంతృప్తిగా ఉన్నాడు. ఎంతో సంతోషం వ్యక్తం చేశాడు. 70 అడుగుల ఎత్తుతో ఇంత భారీ మెస్సీ విగ్రహం ప్రపంచంలో మరెక్కడా లేదు. ఈ నిర్మాణాన్ని కేవలం 40 రోజుల్లో పూర్తి చేశాం. వస్తుండటంతో అభిమానుల్లో అపూర్వమైన ఉత్సాహం నెలకొంది' మంత్రి సుజిత్ బోస్ అన్నారు.

# తిరువనంతపురం కార్పొరేషన్‌లో ఎన్‌డీఏ విజయం

### - ఇది కేరళ రాజకీయాల్లో కీలక మలుపన్న మోదీ

**కేరళ :** కేరళలోని తిరువనంతపురం కార్పొరేషన్‌లో ఎన్‌డీఏ విజయం సాధించడంపై ప్రధాని నరేంద్ర మోదీ శనివారం కీలక వ్యాఖ్యలు చేశారు. ఇది కేరళ రాజకీయాల్లో ఒక 'కీలక మలుపు' అని అభివరి?ంచారు. ఈ అదుతే విజయాన్ని సాధించినందుకు ఆయన కేరళ బీజేపీ కార్యకర్తలకు క ృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ కార్యకర్తలే పార్టీకి బలం అని, వారందరి పట్ల తాను గర్వపడుతున్నానని అన్నారు. "ధన్యవాదాలు తిరువనంతపురం. ఈ కార్పొరేషన్‌లో బీజేపీ, ఎన్‌డీఏలకు లభించిన తీర్పు కేరళ రాజకీయాల్లో కీలక మలుపు. కేరళ అభివ ృద్ధి ఆకాంక్షలను బీజేపీ మాత్రమే నెరవేర్చగలదని ప్రజలు విశ్వసించారు. అందుకే మా పార్టీ ఈ నగరం అభివ ృద్ధికి క ృషి చేస్తుంది. ప్రజల జీవన సౌలభ్యాన్ని మరింత పెంచుతుంది. కేరళలో తరతరాలుగా క్షేత్రస్థాయిలో పనిచేస్తూ, బీజేపీ నేత ృత్వంలోని ఎన్‌డీఏ విజయాన్ని వాస్తవరూపంలోకి తెచ్చిన కార్యకర్తల క ృషిని, పోరాటాలను గుర్తుంచుకోవాల్సిన రోజు - ప్రధాని మోదీ, ఎక్స్ పోస్ట్‌బ్యూటీ ఆఫ్ డెమోక్రసీకేరళ స్థానిక సంస్థల ఎన్నికల్లో యూడీఎఫ్ విజయం సాధించడంపై కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ ప్రశంసలు కురిపించారు. అదే సమయంలో తన తిరువనంతపురం నియోజక వర్గంలో బీజేపీ చారిత్రక విజయం సాధించినందుకు అభినందనలు తెలియజేశారు. అంతేకాదు 'ప్రజాస్వామ్యంలో ఉన్న సౌందర్యం' (బ్యూటీ ఆఫ్ డెమోక్రసీ) ఇదే అని అభివరి?ంచారు. ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టిన శశిథరూర్, 'కేరళ స్థానిక సంస్థల ఎన్నికల్లో యూడీఎఫ్‌నకు వచ్చిన తీర్పునైనా, లేదా తన నియోజకవర్గమైన తిరువనంతపురంలో బీజేపీకి వచ్చిన తీర్పునైనా, ప్రజల తీర్పును గౌరవించాల్సిందేనని' అన్నారు.



వామపక్ష పార్టీలకు ఎదురుదెబ్బమరోవైపు చూస్తే, ఈ కార్పొరేషన్ ఎన్నిక ల్లో ఓటమి వామపక్ష పార్టీలకు పెద్ద ఎదురుదెబ్బ అని చెప్పవచ్చు. అందుకంటే గత 45 ఏళ్లుగా తమ ఆధీనంలో ఉన్న తిరువనంతపురం కార్పొరేషన్?ను కోల్పోయింది. కాంగ్రెస్ హవావాస్తవానికి కేరళ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నేత ృత్వంలోని యూడీఎఫ్ మంచి పనితీరు కనబరుస్తోంది. ఈ నేపథ్యంలో కేపీసీసీ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్ శనివారం కీలక వ్యాఖ్యలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరిం చడాన్ని సూచిస్తున్నాయని అన్నారు. ఈ వారం ప్రారంభంలో కేరళ స్థానిక సంస్థల ఎన్నికలు రెండు దశల్లో జరిగా యి. అయితే ప్రస్తుతమున్న ట్రెండ్? ప్రకారం, ఎల్‌డీఎఫ్ కంటే యూ డీఎఫ్ ఎక్కువ గ్రామ పంచాయితీలు, బ్లాక్? పంచాయితీలు, , కార్పొరేషన్‌లలో ఆధిక్యంలో ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ అధికార ఎల్‌డీఎఫ్‌పై విమర్శలు గుప్పించారు.

## ఆ జిల్లాల్లో చలి తీవ్రత ఆ ఊరు గజగజ



**హైదరాబాద్** తెలంగాణ రాష్ట్రంలో చలి తీవ్రత రోజు రోజుకూ పెరుగుతున్నది. ఇగం పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాలకు గాను 28 జిల్లాల్లో 9 లోపు కనిష్ట ఉషో?గ్రతలు నమోదు కావడం గమనార్హం. దీంతో రాత్రి, ఉదయం వేళల్లో గజగజ వణుకుతున్నారు. మరో 5 జిల్లాల్లో కనిష్ట ఉషో?గ్రతలు 12 డిగ్రీలలోపు నమోదు కావడం మరింత ఆందోళనకరం. వచ్చే మూడు రోజులు అంటూ డిసెంబర్ 13 నుంచి 16 వరకు కూడా చలి తీవ్రత మరింత పెరుగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరి ంచింది. సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో నిన్న కనిష? ఉషో?గ్రత 5.8గా నమోదైంది. దీంతో ఆ గ్రామ పరిధిలో జనం చలితో వణికి పోతున్నారు. పరిసర గ్రామాల్లో నూ ఇదే తీరుగా చలి చంపుతున్నది

## అన్ని విషయాలు బయటపెడతా


**హనుమకొండ, డిసెంబరు13:** కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పీఆర్వో (సోషల్ మీడియాలో పెట్టిన పోస్టుపై బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను బీజేపీ ఎంపీనని... తాను కూడా కొన్ని పోస్టులను చూశానని ప్రస్తావించారు. అవగాహన లేకుండా కొంతమంది తనపై కుట్ర పూరి తంగా పోస్టులు పెడుతున్నారని మండిప డ్డారు. శనివారం కమలాపూర్‌లో ఈటల



రాజేందర్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు ఈటల రాజేందర్. అలా పోస్టులు పెడతారా. వాటిని తాను పట్టించుకోనని స్పష్టం చేశారు. అవగాహన ఉన్నవారు అలా పోస్టులు పెడతారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తాను ఏ పార్టీలో ఉండా లో ప్రజలు తేల్చుకుంటారని చెప్పుకొచ్చారు. ఈ అంశాలను బీజేపీ హై కమాండ్ తేలుస్తుందని.. సమయమే ఇది డిసైడ్ చేస్తుందని వ్యాఖ్యానించారు. తనపై ఎవరు ఏమి చేస్తున్నారు.. ఎవరేం చెబుతున్నారో ప్రజలకు అర్థమవుతోందని తెలిపారు. సందర్భం వచ్చినప్పుడు అన్ని విషయాలు చెబుతానని అన్నారు. రెండు, మూడో విడత పంచాయతీ ఎన్నికలు పూర్తి అయ్యాక ఇటీవల జరిగిన పరిణామాలన్నీ తాను చెబుతానని పేర్కొన్నారు ఈటల రాజేందర్. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచ్‌లని కాంగ్రెస్ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌పై ఎంత వ్యతిరేకత ఉందో ఈ ఫలితాలను బట్టి అర్థం చేసుకోవాలని చెప్పుకొచ్చారు. సింగరేణిలో క్వార్టర్స్ బాగుచేయడానికి పైసలు లేవా అని ప్రశ్నించారు. సింగరేణి డబ్బులతో తన ఫుట్‌బాల్ ట్రైనింగ్ కోసం సీఎం రేవంత్‌రెడ్డి వందల కోట్లు ఖర్చు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు కోట్ల రూపాయలు దోపిడి చేశారని కవిత ఆరోపిస్తున్నారని అన్నారు ఈటల రాజేందర్.

## తెలంగాణలో మలిదశ పంచాయతీ పోరు ఏర్పాట్లు కట్టుదిట్టం


**హైదరాబాద్, డిసెంబర్ 13:** తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు ఎక్కడ చూసినా పంచాయతీ ఎన్నికల గురించే మాట్లాడుకుంటున్నారు. గెలుపు కోసం పార్టీ అభ్యర్థులు తమ ప్రయత్నాలు గట్టిగానే చేస్తున్నారు. ఆదివారం) రాష్ట్ర వ్యాప్తంగా 3,911 గ్రామాల్లో రెండోదశ పంచాయతీ ఎన్నికలు జరగను న్నాయి. 13,128 సర్పంచ్ అభ్యర్థులు బరిలో ఉండగా.. 29,903 వార్డులకు 78,158 వార్డు సభ్యులు బరిలో నిలిచారు.




ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరగనుంది. అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ జరిగి ఫలితాలు రానున్నాయి. ఎన్నికల నిర్వహణ కోసం శనివారం సిబ్బందికి ఎన్నికల సామాగ్రిని పంపించినట్లు సమాచారం. ఇదిలా ఉంటే.. తొలిదశ పోరులో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు మెజార్టీ స్థాయిలో గెలిచారు. ఆ తర్వాత స్థానంలో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులు గెలిచారు. రెండో విడత ఎన్నికల సందరరేగా గ్రామాల్లో ఉన్న అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా చేసుకొని విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నట్లు సమాచారం. ఇంటింటికి తిరిగి నగదు, మద్యం, మాంసాహారం ఇస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. డబ్బు అయితే ఫోన్ పే లాంటి మాధ్యమాల ద్వారా నగదు పంపిణీ చేస్తున్నట్లు సమాచారం. మరోవైపు కుల సంఘాల వారీగా తాయిలాలు, హామీలు ఇస్తు మచ్చిక చేసుకుంటూ అభ్యర్థులు రాత్రి పగలు తేడా లేకుండా శ్రమిస్తున్నట్లుగా సమాచారంముఖ్యంగా శంషాబాద్, షాద్ నగర్, కేశంపేట ప్రాంతాల్లో ఓటుకు 5 వేల నుంచి 10 వేల వరకు పంచినట్లు సమాచారం. పోలింగ్ రోజు మద్యం దుకాణాలు బంద్ ఉంటాయి. ఇక రెండో విడత ఎన్నికల సందరరేగా పోలింగ్ కేంద్రాల్లో 144 సెక్షన్ అమలు ఉంటుందని ఆయా జిల్లాల కలెక్టర్లు తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ఇప్పటికే పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే..తొలిదశ పోరు కొన్ని చెదురుమదురు సంఘటలను మినహా ప్రశాంతంగా జరిగినట్లు అధికారులు తెలిపారు.

## విశాఖను 135 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుస్తాం

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విశాఖపట్నం ఎకానమీ రీజియన్ సమగ్ర అభివ ృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సమీక్షిం చారు. 2032 నాటికి ఈ ప్రాంతాన్ని 125 నుంచి 135 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన ప్రకటించారు. దీని కోసం అన్ని విభాగాలు సమన్వయంతో ముందుకు సాగాలని సీఎం సూచించారు. విశాఖలో జరిగిన ఈ ఉన్నతస్థాయి సమావేశానికి మంత్రులు, వీఈఆర్ పరిధిలోని తొమ్మిది జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు మరియు



ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో అభివ ృద్ధికి అవసరమైన కీలక రంగాలపై విస్త ృతంగా చర్చించారు. వీఈఆర్ పరిధిలో చేపట్టాల్సిన మొత్తం 49 మౌలిక వసతుల ప్రాజెక్టుల పురోగతిని సీఎం పరిశీలించారు. వీటిలో రోడ్లు, రైల్వే మార్గాలు, పోర్టులు, లాజిస్టిక్స్ వంటి ప్రధాన సౌకర్యాల అభివ ృద్ధి ప్రధాన అంశాలు. పారిశ్రామిక మరియు వాణిజ్య కార్యకలాపాలకు అవసరమైన మౌలిక వసతుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం సూచించారు. ప్రతి శాఖ తమ రంగానికి సంబంధించిన స్పష్టమైన యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని చంద్రబాబు ఆదేశించారు. వాణిజ్యం, పరిశ్రమలు, పర్యాటకం, మున్సిపల్ పరిపాలన, ఐటీ, వ్యవసాయం, విద్య, వైద్య సేవలు, నైపుణ్యాభివ ృద్ధి, విద్యుత్ వంటి రంగాల్లో దీర్ఘకాలిక లక్ష్యాలతో పనిచేయాలని ఆయన సూచించారు. రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారుల నిర్మాణంపై కూడా సమావేశంలో ప్రత్యేక చర్చ జరిగింది. బలమైన మౌలిక వసతులు అందుబాటులోకి వస్తే పరిశ్రమలు వేగంగా అభివ ృద్ధి చెందుతాయని, వాణిజ్య అవకాశాలు పెరుగుతాయని సీఎం అభిప్రాయపడ్డారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, పి. నారాయణ, టీజీ భరత్, కందుల దుర్గేష్, కొండపల్లి శ్రీనివాస్, డోలా బాల వీరాంజనేయ స్వామి, కొల్లు రవీంద్ర, తొమ్మిది జిల్లాల కలెక్టర్లు మరియు పలు ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# పిల్లల పాలిట పాయిజన్


## 2047గా మారిన రేవంత్ రెడ్డి



**హైదరాబాద్:** రేవంత్ రెడ్డి పిల్లల పాలిట 'పాయిజన్ 2047'గా మారాడని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. పేద పిల్లల మీద ముఖ్యమంత్రి పగబట్టాడు. రెండేండ్లలో 116 మంది పిల్లలను పొట్టన పెట్టుకున్నాడని చెప్పారు. ఇంతమంది విద్యార్థులు చనిపోతున్నా రేవంత్ రెడ్డికి కనీసం చీమకుట్టినట్లయినా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ రెండేండ్ల పాలనలో స్కూలు విద్యార్థులకు కనీసం పట్టెడన్నం పెట్టలేక పోతున్నావని మండిపడ్డారు. విద్యాశాఖ మంత్రిగా, ముఖ్యమంత్రిగా రేవంత్ అట్టర్ ఫ్లాప్ అయ్యాడని దుయ్యబట్టారు. ఫుడ్ పాయిజన్ బారిన పడి హైదరాబాద్ కింగ్ కోఠి దవాఖానలో చికిత్స పొందుతున్న బాగ్ లింగంపల్లి మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేశ్ కలిసి హరీశ్ రావు పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. '?రాష్ట్రంలో ప్రతిరోజూ ఏదో పాలవుతున్నారు. యని విద్యార్థులు ఏకంగా పోలీస్ స్టేషన్‌కి వెళ్లే పరిస్థితి వచ్చింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విద్యార్థులే ఫిర్యాదు చేశారు. నిన్న మాదాపూర్‌లోని చందునాయక్ తండాలో మధ్యాహ్న భోజనం వికటించి 43 మంది పిల్లలు దవాఖానలో చేరారు. ఇప్పుడు ముషీరాబాద్ బాగ్ లింగంపల్లి మైనార్టీ గురుకులంలో కలుషిత ఆహారం తిని 90 మంది ఆసుపత్రి పాలయ్యారు. రేవంత్ రెడ్డి విజన్ 2047 అని డబ్బా కొట్టుకుంటున్నాడు. ఇది విజన్ 2047 కాదు.. విద్యార్థుల పాలిట పాయిజన్ 2047గా మారింది. రేవంత్ రెడ్డి పిల్లల పాలిట పాయిజన్ 2047గా మారిండు. నీకు నిజాయితీ ఉంటే గురుకులాల్లోని పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టు. ఆసుపత్రిలో చేరిన విద్యార్థులు తిరిగి మళ్లీ హాస్టల్‌కి వెళ్ళము అని భయపడి చెబుతున్నారు.

## కేంద్ర మాజీ మంత్రి శివరాజ్ పాటిల్ మృతి

- వీరశైవ లింగాయత్ సమాజానికి తీరని లోటు



**సదాశివపేట వాస్తవ తెలంగాణన్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేటకేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శివరాజ్ పాటిల్ అనారోగ్యంతో మహారాష్ట్రలోని లాతూర్‌లో మృతి చెందారు. లాతూర్ నుంచి ఏడుసార్లు లోకసభకు ఎన్నికైన ఆయన, కేంద్ర మంత్రిగా దేశానికి విశిష్ట సేవలు అందించారు. ముఖ్యంగా వీరశైవ లింగాయత్ సమాజ అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన నేతగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది.అలాంటి మహానేత మన మధ్య లేకపోవడం వీరశైవ లింగాయత్ సమాజానికి తీరని లోటు అని సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం మాజీ ప్రధాన కార్యదర్శి అన్మిశెట్టి జయప్రకాశ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. శివరాజ్ పాటిల్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మహాత్మ బసవేశ్వరుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన ప్రార్థించారు.

## మన సంప్రదాయ రుచులకు కేరాఫ్ ఏ ఎస్ రావు నాగర్ 'సంప్రీతి తెలుగు కిచెన్'

- ఆంధ్ర తెలంగాణ రాయలసీమ రుచుల సమ్మేళనం 'సంప్రీతి'
- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎన్ వి ఎస్ ప్రభాకర్..








**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్రా సర్కిల్ డా. ఏఎస్ రావునగర్‌లోని రాధిక బస్‌స్టాప్ సమీపంలో, అణుపురం ఎస్ఎస్ హైట్స్ రెండో అంతస్తులో ఏర్పాటు చేసిన 'సంప్రీతి తెలుగు కిచెన్' ఫ్యామిలీ రెస్టారెంట్‌ను శనివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్థానికులకు నాణ్యమైన భోజనాన్ని కుటుంబ వాతావరణంలో అందించాలనే లక్ష్యంతో ఈ రెస్టారెంట్ ప్రారంభించడం అభినందనీయమన్నారు. తెలుగు సంప్రదాయ వంటకాల ఘనతను ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో వ్యాపారవేత్త మౌనికా సింగం 'సంప్రీతి తెలుగు కిచెన్'ను ప్రారంభించారు. "తెలుగు సంప్రదాయ రుచుల సంబరం" అనే నినాదంతో ప్రారంభమైన ఈ రెస్టారెంట్‌లో ఆంధ్ర, తెలంగాణ, రాయలసీమ ప్రాంతాలకు చెందిన ప్రత్యేక వంటకాలు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. రాయలసీమ కారం, ఆంధ్ర వంటకాల పులుపు, తెలంగాణ గ్రామీణ రుచుల సమ్మేళనంగా ఇక్కడి వంటకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని పేర్కొన్నారు. సంప్రదాయ వంట విధానాలు, స్థానిక పదార్థాలు, ప్రత్యేక మసాలాల వినియోగంతో వంటకాలు తయారు చేస్తున్నామని మౌనికా సింగం తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు సింగం సత్తయ్య, సింగం సాయి చరణ్, మాజీ ఎమ్మెల్యే లు ఎన్ వివిఎస్ఎస్ ప్రభాకర్, బేతి సుభాష్ రెడ్డి, మాజీ మేయర్ బొంతు రాంమోహన్ రావు, మాజీ కార్పొరేటర్ లు పజ్జురి పావని మణిపాల్ రెడ్డి, కొత్త రామారావు, వివిధ పార్టీ నాయకులు, మర్రి మోహన్ రెడ్డి, కనుకుల రజినీకాంత్ రెడ్డి, సంధ్య రెడ్డి, బంధువులు తదితరులు పాల్గొన్నారు. అతిథులు రెస్టారెంట్ యాజమాన్యాన్ని అభినందిస్తూ వ్యాపారం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు.

## హరీష్ రావు ని కలిసినా బైరీ శ్రీనివాస్ గౌడ్



**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం తెలంగాణ రాష్ట్ర మాజి మంత్రి, బి.ఆర్.ఎస్ అగ్రనేత తన్నీరు హరీష్ రావు ని గ్రీన్ పీస్ ఎన్విరాన్‌మెంట్ వాటర్ హార్వె స్టింగ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ బైరి శ్రీనివాస గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పటిష్ట భద్రత జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు.**
ఆదివారం జిల్లాలో జరగనున్న రెండవ విడత పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు మెదక్ జిల్లా పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, . తెలిపారు. ఎన్నికల భద్రతా ఏర్పాట్లలో భాగంగా జిల్లావ్యాప్తంగా సుమారు 750 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో భారీ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.చేగుంట పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన ఎన్నికల అవగాహనా కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలోని పోలీస్ అధికారులు, బందోబస్తు సిబ్బంది తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ,ఎన్నికలు ఎలాంటి అవాంతరాలు లేకుండా పూర్తయ్యేలా నిబద్ధతతో పనిచేయాలని,పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతను మరింత పటిష్టం చేస్తామని, మహిళలు, వృద్ధులు, వికలాంగ ఓటర్లు నిరభయంగా ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు.జిల్లాలోని పోలింగ్ కేంద్రాలు క్రిటికల్, సాధారణ కేంద్రాలుగా విభజించి, వాటి ప్రాధాన్యతను బట్టి అదనపు పోలీస్ బలగాలను మోహరించినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రత్యేక నిఘా బృందాలు, రూట్ మొబైల్ పార్టీలు, స్ట్రైకింగ్ ఫోర్స్ లు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలు, సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎస్పీ వివరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన వారిపై ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట్ సీఐ వెంకట రాజా గౌడ్, ఎస్బి ఇన్స్పెక్టర్‌సందీప్ఎసై చైతన్య కుమార్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## నాగారం సర్కిల్‌లో ఎన్నికల ఫీల్డ్ వెరిఫికేషన్ కొనసాగింపు






**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా నాగారం సర్కిల్ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం (రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ ) ఆదేశాల మేరకు, రాబోయే ఎన్నికలను పారదర్శకంగా, స్వేచ్ఛాయుతంగా మరియు న్యాయసమ్మతంగా నిర్వహించేందుకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియలో భాగంగా ఫీల్డ్ వెరిఫికేషన్ కార్యక్రమం గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జి హెచ్ ఎం సి), నాగారం సర్కిల్‌లో కొనసాగుతోంది.ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, సూపర్వైజర్లు, బూత్ లెవల్ అధికారులు బి ఎల్ ఓ వార్డు వారీగా పర్యటిస్తూ ఓటర్ల జాబితాను పరిశీలిస్తున్నారు. కొత్త ఓటర్ల నమోదు, అర్హత కోల్పోయిన మరియు మృతుల పేర్ల తొలగింపు, చిరునామా మార్పులు, ద్వంద్వ ఓటర్ల గుర్తింపు వంటి అంశాలపై దృష్టి సారిస్తున్నారు. పోలింగ్ కేంద్రాల స్థానం, పరిధి సరిహద్దులు, మౌలిక వసతుల లభ్యతపై తనిఖీలు జరుగుతున్నాయి.నాగారం సర్కిల్ ఏ ఈ ఆర్ ఓ శ్రీ ఎస్. భాస్కర్ రెడ్డి క్షేత్రస్థాయిలో పర్యటించి, బి ఎల్ ఓ లు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి ఓటరు పూర్తి సహకారం అందించాలని, అవసరమైన వివరాలను సరైన ఆధారాలతో సమర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ ఫీల్డ్ వెరిఫికేషన్‌లో నలుగురు సూపర్వైజర్లు మరియు నలభై నాలుగు బి ఎల్ ఓ లుపాల్గొంటున్నారు.

## ఉప్పల్ ఓల్డ్ విలేజ్ లో 60 లక్షల తో సీసీ రోడ్,నిర్మాణ పనులు





**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్)** మేడ్చల్ జిల్లా ఉప్పల్ లోని ఓల్డ్ విలేజ్(భరత్ నగర్)లో 60 లక్షల తో సీసీ రోడ్డు ,పనులు శుక్రవారం పరిశీలించారు . ఇటీవలనే కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీల్లో పర్యటించిన సందర్భంగా సీసీ రోడ్డు,డ్రైనేజీ పనులను చేయిస్తానని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ,ఏఈ రాజ్ కుమార్ తో కలిసి ఓల్డ్ విలేజ్ భరత్ నగర్ లోని మాల్ మైసమ్మ ఆలయం ఏరియాలో జరుగుతున్న పనులను పరిశీలించి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు., త్వరలోనే ఉప్పల్ ఓల్డ్ విలేజ్ భారత్ నగర్ లో పెండింగ్‌లో ఉన్న ఓపెన్ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులను కూడా చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోగుల నర్సింహ రెడ్డి,పోగుల సత్తి రెడ్డి,మహంకాళి రాజు,సల్లా ప్రభాకర్ రెడ్డి,ఈగ శ్రీధర్,రంగుల శేఖర్ ముదిరాజ్,కాయల సుధాకర్,కాయల యాదయ్య,త్రైసీన్,బచ్చ రామ్ తోట రాంచందర్,గణేష్ ,శ్రీకాంత్,శ్రీధర్ రెడ్డి,రవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు...**
శనివారం జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కాలేజ్ గ్రౌండ్ ప్రాంగణంలో 14వ తేదీన జరుగనున్న పోలింగ్ నిర్వహణకు పంపిణీ చేస్తున్న మెటీరియల్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రెండో విడత జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు తమ హక్కు వినియోగించుకోవడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వయో వృద్ధులు, దివ్యాన్గుల కొరకు వీల్ ఛైర్లు అందుబాటులో ఉంచాలని సంక్షేమ అధికారికి సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో మెటీరియల్ తీసుకున్న పిఓ, ఓపిఓలు మెటీరియల్ జాగ్రత్తగా పరిశీలించాలని, ఏదేని కొరత ఉన్నట్లు గమనిస్తే తక్షణమే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. శనివారం సాయంత్రం వరకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని 14వ తేదీన పోలింగ్ నిర్వహణకు ఓటింగ్ కంపార్ట్ మెంట్ వంటి అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై మధ్యాహ్నం వంటి గంటకు పూర్తి అవుతుందని, తదుపరి 2 గంటల నుండి లెక్కింపు ప్రారంభించాలన్నారు. లెక్కింపు పూర్తి అయిన తదుపరి సాధారణ పరిశీలకుల అనుమతితో గెలుపొందిన అభ్యర్థులను ప్రకటించాలని స్పష్టం చేశారు. పీ.ఓలు, ఓ.పీ.ఓలు అందరు హాజరయ్యారా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. హాజరు కానీ సిబ్బంది వివరాలు అందచేయాలని, తదుపరి వారిపై ఎన్నికల సంగం మార్గదర్శకాల మేరకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం పిఓలు, ఓపిఓలతో మొత్తం మెటీరియల్ తీసుకున్నారా, పరిశీలించారా, అన్ని సక్రమంగా ఉన్నాయా లేదా పరిశీలించి ఏమైనా లోటుపాట్లు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ నిర్వహణ, తదుపరి ఓట్లు లెక్కింపులో ఎలాంటి పొరపాటుకు అవకాశం లేకుండా ఎన్నికల సంగం మార్గదర్శకాలు మేరకు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. పోలింగ్ సామాగ్రి తరలింపును రూటు అధికారులు పర్యవేక్షణతో పాటు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఉంటుందని తెలిపారు. . ప్రతి ఓటరు నిష్పక్షపాతంగా, స్వేఛగా తమ ఓటు హక్కును వినియోగించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి భుజంగరావు, తాహసిల్దార్ లక్ష్మణ్ బాబు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి ఆర్ ఐ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లో బిఆర్ఎస్ పార్టీ నుండి మందుముల పరమేశ్వర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరికలు





**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** ఉప్పల్ నియోజకవర్గంలో ఉప్పల్ నూర్ భాషాదూదేకుల సంఘం నేతలు కాంగ్రెస్ లో చేరారు. మందుముల పరమేశ్వర్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన కు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ చేరడం జరిగింది అని తెలిపారు. అల్లా భాషా,జానయ్య,నాయప్ప రసూల్,రామ్ రెడ్డి,నడిపి రోశయ్య,కాసిం వల్లి,నాగూర్ భాషా,పీరంభి ,శిరయ్య, సిద్ధయ్య,నడిపి సిద్దయ్య,ఉస్సని,చిన్న మౌలయ్య, రోశయ్య, నాయబ్ రసూల్,పెద్ద సిద్దయ్య,చింతలయ్య, కాసిం,సిద్దయ్య,పెద్ద పీరయ్య,మల్లికార్జున్,చిన్న పీరయ్య,పకీరయ్య, భవాని, రాజు,శ్రీనివాసులు బి ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి సమక్షం లో చేరారు అని ఒక ప్రకటన లో తెలిపారు.

# మంత్రి శ్రీధర్ బాబు ని కలిసినా ముప్పు శ్రీనివాస్ రెడ్డి





**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం సర్కిల్ బంజారాహిల్స్ మినిస్టర్స్ క్వార్టర్స్ లో మంత్రి దుద్దుళ్ళ శ్రీధర్ బాబు ని మరియు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ని నాగారం సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి గోధుమ కుంట ఎక్స్ ఎంపిటిసి మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఘనపురం కొండల్ రెడ్డి మరియు గోధుమ కుంట ఎక్స్ వార్డ్ మెంబర్ చీర శేఖర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజల నమ్మకాన్ని కోల్పోయింది

**హైదరాబాద్ :**కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు రెండేళ్ల సమయం పట్టిందని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి ఉంటే ఎప్పుడో ఈ ఎన్నికలను పెట్టేవారని తెలిపారు. హామీలు అమలు చేసి ఉంటే కాంగ్రెస్ పార్టీ ఎప్పుడో ఎన్నికలు పెట్టేదని పేర్కొన్నారు. హామీలు అమలు సాధ్యం కాదన్న విషయం సీఎం రేవంత్ రెడ్డికి కూడా తెలుసని వ్యాఖ్యానించారు.రాష్ట్రంలో 700 మంది రైతులు, చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తెలిపారు. గురుకులాల్లో చదివే 60 మంది విద్యార్థులు మృతిచెందారని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో కేంద్ర ఉద్యోగుల కంటే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎక్కువ జీతం ఇచ్చారని గుర్తుచేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండేళ్లుగా రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కూడా అందించడం లేదని విమర్శించారు. యాసంగి మొదలైందని.. ఈసారి రైతుబంధు ఇస్తారో ఇవ్వరో కూడా చెప్పడం లేదని అని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒకటే సీజన్‌లో రైతుబంధు వేసిందని అన్నారు.ఎన్నికల విధుల్లో సిబ్బంది నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సూచించారు. బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు చాలాచోట్ల ఏకగ్రీవమయ్యారని తెలిపారు. కాంగ్రెస్ ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందని తొలి విడత ఫలితాలు చాటిచెప్పాయని అన్నారు. రెండు, మూడో విడతల్లోనూ ఇలాంటి ఫలితాలే వస్తాయని ఆశిస్తున్నామని అన్నారు.

## ప్రియదర్శిని విద్యా సంస్థలకు హైయర్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డు

**ఖమ్మం రూరల్, డిసెంబర్ 13 :** దేశంలోని విద్యా సంస్థల్లో అత్యున్నత స్థాయికి చేరుకుని సమాజాన్ని ప్రభావితం చేస్తున్న సంస్థలను గుర్తించి వాటికి అరుదైన గౌరవం ఇస్తున్న విద్యా శిక్షణా రంగ సంస్థ ఎట్ టెక్, తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో 2024-2025 సంవత్సరానికి గాను హైయర్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డు ప్రియదర్శిని విద్యా సంస్థలు దక్కించుకున్నాయి. శనివారం హైదరాబాద్ హైటెక్స్ లో జరిగిన కార్యక్రమంలో అవార్డును ప్రియదర్శిని విద్యా సంస్థల అధినేత డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు అందుకున్నారు. తమ 25 సంవత్సరాల నిరంతర క ృషికి, విద్యార్థిని విద్యార్థులను ఉన్నత విలువలతో తీర్చిదిద్దిన విధానాలకు దక్కిన గుర్తింపుగా తాము ఈ అవార్డును స్వీకరిస్తున్నామని తెలుపుతూ నవీన్ బాబు హర్షం వ్యక్తం చేశారు.తమను నమ్మి వచ్చిన ప్రతి విద్యార్థులు అత్యున్నత స్థాయిలో స్థిరపడటానికి కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించడం వల్లే ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా విద్యార్థులు అత్యున్నత స్థితిలో ఉన్నారని, అలాంటి తమ క ృషికి పురస్కారం లభించడంపై విద్యా సంస్థల డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ పురస్కారం మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాల్ అన్నారు. అవార్డు స్వీకారంపై డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్స్ వి.రామారావు, నయీం పాషా, డైరక్టర్ శ్రీ రామినేని, చలపతిరావు, అకడమిక్ డైరెక్టర్ ఎం.శివకుమార్, వివిధ విభాగాల హెచ్.ఓ.డిలు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తమ సంస్థ సాధించిన మైలురాయికి ఆనందం వ్యక్తం చేశారు.

# కాసిపేటలో పంచాయతీ ఎన్నికలకు అంతా సిద్ధం

**కాసిపేట :** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలో పంచాయతీ ఎన్నికలకు అధికారులు అంతా సిద్ధం చేశారు. రెండో విడుత ఎన్నికలు ఆదివారం జరుగనుండగా అధికారులు అన్ని ఏర్పాటు చేశారు.కాసిపేట కళాశాలలో ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఎన్నికల అధికారులకు, సిబ్బందికి పంపిణీ చేశారు.

## చిట్యాల పోలింగ్ స్టేషన్లను సందర్శించిన జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్

**చిట్యాల డిసెంబర్ 13:** రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో చిట్యాల గ్రామపంచాయతీ పోలింగ్ స్టేషన్‌ను భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, సందర్శించి పరిశీలి ంచారు. ఎస్పీ మాట్లాడుతూ, ఎన్నికలు శాంతియుతంగా, స్వేఛ్ఛాయుతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎన్నికల నియమావళిని అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరి ంచారు.ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగేందుకు అభ్యర్థులు, రాజకీయ నాయకులు, స్థానిక ప్రజలందరూ పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని ఎస్పీ కోరారు. వారి వెంట ఎస్ఐ శ్రావణ్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు సర్పంచ్ అభ్యర్థుల ఎన్నికలు జరుగుతున్న గ్రామపంచాయతీ వివరాలు

● గ్రామ పంచాయతీ ఎన్నికలు. -25

**తోరూర్ ప్రతినిధి,డిసెంబర్ 14:**
తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థుల రెండవ విడత ఎన్నికలు నేడు జరగనున్నాయి. మహబూబాబాద్ జిల్లాలో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే (7) మండలాలు బయ్యారం, చిన్న గూడూరు, దంతాలపల్లి, గార్ల, నరసింహాలపేట, పెద్ద వంగర, తొర్రూరు, మొత్తం సర్పంచ్ స్థానాలు (158), ఏకగ్రీవం అయినా స్థానాలు(12) ఎన్నికలు జరిగే గ్రామపంచాయితీ సర్పంచి స్థానాలు (146), మొత్తం వార్డు మెంబర్ స్థానాలు (1360) ఏకగ్రీవం అయిన వార్డు మెంబర్ స్థానాలు (74). ఎన్నికలు జరిగే వార్డు స్థానాలు (1286), మొత్తం ఓటర్లు-2,01,092, మొత్తం పోలింగ్ కేంద్రాలు-(1286), ఎన్నికల సిబ్బంది, మండల ప్రత్యేక అధికారులు(7). జోనల్ అధికారులు (14) రూట్ అధికారులు (65). ఏ.ఆర్.ఓ-1-(04,) ఆర్.ఓ-II-(190,) పి.ఓ లు-(1632, ) ఓ.పి.ఓ లు-(2048), వెబ్కాస్టింగ్ (37).

## ఎన్నికల సమయంలో ఓటర్లు/రాజకీయ పార్టీలు పాటించాల్సిన విధి విధానాలు

**తొరూరు ప్రతినిధి, డిసెంబర్ 14:** మహబూబాబాద్ జిల్లాలో నేడు జరుగుతున్న సర్పంచ్ అభ్యర్థుల ఎన్నికల సమయంలో పాటించాల్సిన విధివిధానాలను తొరూర్ పోలీస్ అధికారులు వెల్లడించిన వివరాలు ఇలా. అభ్యర్థులు గాని, పోలింగ్ ఏజెంట్లు గాని, ఓటు వేసేవారు గాని పోలింగ్ స్టేషన్లోకి సెల్ ఫోన్ లను తీసుకెళ్లకూడదు.పోలింగ్ స్టేషన్ వద్ద ఓటర్లు క్రమపద్ధతిలో 'క్యూ' పద్ధతిని పాటించవలెను. పోలింగ్ స్టేషన్ కి 200 మీటర్ల లోపు ఉన్న ఇండ్లలో, ఆ ఇంటికి సంబంధించిన కుటుంబ సభ్యులు మాత్రమే ఉండాలి. వేరే ఇతరులు ఎవరు గాని ఉండకూడదు. అలాగే ఆ ఇండ్లలో, ఆ ఇంటి ముందు పరిసరాల్లో ఏ పార్టీకి సంబంధించిన ప్రచారాలు గాని, జెండాలు కానీ, గుర్తులు గాని ఉండకూడదు.

## శ్రీ శ్రీశ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణం











**సదాశివపేట వాస్తవ తెలంగాన్యూస్**సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణం హనుమాన్ నగర్ కాలనీ లో శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో చిన్నారులతో భక్తి భావాన్ని పెంచేందుకు ప్రత్యేక పారాయణం ఈ కార్యక్రమంలో హనుమాన్ చాలీసా శ్రీ రామ నామ జపం భక్తి పాటలు పిల్లలచే పారాయణం చేయించారు పిల్లల్లో ధైర్యం క్రమశిక్షణ భక్తి భావం అలవాడాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు భక్తులు తెలిపారు ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని హాజరై పిల్లలను ప్రోత్సహించారు

## ఇది ఫ్రెండ్లీ మ్యాచ్ కోల్‌కతా లాంటి సంఘటనలకు తావులేదు

**హైదరాబాద్, డిసెంబర్ 13:** స్టార్ ఫుట్‌బాలర్ లియోనెల్ మెస్సీ(శనివారం) సాయంత్రం భాగ్య నగరానికి రానున్న సంగతి తెలిసిందే. ఉప్పల్ స్టేడియంలో మెస్సీ జట్టుతో సీఎం రేవంత్ రెడ్డి టీమ్.. ఫ్రెండ్లీ ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడనుంది. అయితే.. ఈ మ్యాచ్ పూర్తిగా స్నేహపూర్వకంగా మాత్రమే జరగనుందని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ ఛైర్మన్ శివసేనా రెడ్డి తెలిపారు.'నేడు జరగబోయేది పూర్తిగా ఫ్రెండ్లీ మ్యాచ్.. పూర్తి స్థాయి మ్యాచ్ కాదు. కేవలం క్రీడలను ప్రోత్సహించడానికి మాత్రమే దీన్ని నిర్వహిస్తున్నాం. కోల్‌కతా లాంటి సంఘటనలు హైదరాబాద్‌లో జరగవు' అని శివసేనా రెడ్డి చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయంతో విద్యార్థులు క్రీడలవైపు ఆలోచిస్తారని ఆయన అన్నారు. రాజకీయాల్లో అయినా, క్రీడల్లో అయినా.. రేవంత్‌దే పైచేయి అని కొనియాడారు.అంతకముందు.. కోల్‌కతాలో గందరగోళ పరిస్థితులు నెలకొనడంతో మెస్సీ ఎక్కువ సేపు స్టేడియంలో సమయం కేటాయించలేకపోయాడు. మెస్సీని చూసేందుకు జనం భారీఎత్తున తరలిరావడంతో.. భద్రతా కారణాల దృష్ట్యా కేవలం 10 నిమిషాల్లోనే అతణ్ని స్టేడియం నుంచి తీసుకెళ్లిపోయారు నిర్వాహకులు. దీంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. కొందరు ఆగ్రహానికి లోనై స్టేడియంలోని కుర్చీలు విరగ్గొట్టినట్టు సమాచారం.

# వాహనదారులకు అలర్ట్ నేటి నుంచి ఆ రూట్‌లో వెళ్లకండి



**అమరావతి, డిసెంబరు13 :** చింతూరు టూ మారేడుమిల్లి ఘాట్ రోడ్డు ప్రయాణంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు విధించింది. రాత్రి వేళ ఘాట్ రోడ్డుపై ప్రయాణం చేయకుండా ఆంక్షల ఉత్తర్వులు జారీ చేశారు చింతూరు ఐటీడీఏపీవో శుభం నోక్‌వాల్. భద్రాచలం నుంచి రాత్రి వేళ ఆంధ్రప్రదేశ్ వెళ్లే వాహనదారులకు ఆంక్షలపై ప్రభుత్వం ఈ విజ్ఞప్తి చేసింది.ప్రజా భద్రత కోసం ఆంక్షలు నేటి నుంచి అమల్లోకి రానున్నాయని ఏపీ సర్కార్ తెలిపింది. అల్లూరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం నేపథ్యలో ప్రభుత్వం ఈ ఆంక్షలు విధించింది. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు ఈ ప్రయాణంపై ఆంక్షలు ఉండనున్నాయి. వాహనదారులు ఈ విషయాన్ని గమనించాలని ఏపీ సర్కార్ సూచించింది.కాగా, అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం ఘాట్ రోడ్‌లో నిన్న(శుక్రవారం) తెల్లవారు జామున బస్సు ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో 10 మంది మృతిచెందగా.. 20మందికి తీవ్ర గాయాలయ్యాయి.

# మూడవ రోజుకు దీక్ష విరమణలుతరలివచ్చిన భవానీలు



**విజయవాడ, డిసెంబర్ 13:** ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ సన్నిధిలో భవానీ దీక్ష విరమణలు మూడవ రోజుకు చేరుకున్నాయి. దీక్ష విరమించేందుకు పెద్ద ఎత్తున భవానీలో ఇంద్రకీలాద్రికి తరలివచ్చారు. దీంతో కనుచూపు మేరకు ఎర్రటి దుస్తులలో భవానీలు నిండిపోయారు. వారాంతం కావడంతో భవానీలు పెద్ద సంఖ్యలో దుర్గమ్మ సన్నిధికి తరలివచ్చారు. దీంతో జై దుర్గా జై జై దుర్గా నామస్మరణతో ఇంద్రకీలాద్రి మారుమోగుతోంది. తెల్లవారుజాము నుంచే భవానీలు విజయవాడకు తరలివచ్చి అమ్మను దర్శించుకుని దీక్షను విరమిస్తున్నారు. ముందుగా గిరి ప్రదక్షిణ చేసుకుని ఆపై అమ్మ దర్శనం కోసం క్యూలైన్లలో భవానీలు వేచి ఉన్నారు.దుర్గమ్మ దర్శనం పూర్తి చేసుకున్న తర్వాత కొండ దిగువకు చేరుకుని ఇరుముడులు సమర్పిస్తున్నారు. ఇక భవానీల కోసం ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భవాని భక్తులు ఇరుముడులు సమర్పించేందుకు ప్రత్యేక కౌంటర్లు , కేశఖండనశాల, ఘాట్లలో షవర్ బాతులు, లడ్డు ప్రసాదాల కౌంటర్లు, మూడు హెూమగుండాలను అధికారులు ఏర్పాటు చేశారు. కాగా.. ఐదు రోజుల పాటు భవానీ దీక్ష విరమణలు కొనసాగనున్నాయి. ఈనెల 11న దీక్ష విరమణలు ప్రారంభంకాగా 15వ తేదీన ముగియనుంది. అగ్ని ప్రతిష్టాపనతో ఇరుముడులు మొదలయ్యాయి.

# త్వరలోనే లాటరీ విధానంలో ప్లాట్ల కేటాయింపు



**అమరావతి, డిసెంబర్ 13:** రైతుల సమస్యల పరిష్కారంపై సమావేశంలో ప్రధానంగా చర్చించామని మంత్రి నారాయణ అన్నారు. రాయపూడి సీఆర్డీఏ కార్యాలయంలో త్రిసభ్య కమిటీ సమావేశం అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ...700 మంది రైతులకు చెందిన 921 ప్లాట్లు ల్యాండ్ పూలింగ్‌కు ఇవ్వని భూమిలో వచ్చాయని.. అలాంటి రైతులకు ఫోన్‌లు చేసి వారి అభిప్రాయాలు తీసుకున్నామన్నారు. చాలా మంది రైతులు ల్యాండ్ అక్విజిషన్ తర్వాత అవే ప్లాట్లు తీసుకుంటామని చెప్పారని తెలిపారు.37 మంది రైతులు వేరే చోట ప్లాట్లు కేటాయించమని అడిగారన్నారు. జరీబు, గ్రామ కంఠం ప్లాట్లపై కమిటీ నివేదిక ఆధారంగా 15 రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. రైతులకు కేటాయించిన ప్లాట్లలో ఇప్పటి వరకూ 61,793 ప్లాట్ల రిజిస్ట్రేషన్ పూర్తయిందన్నారు. ఇంకా కేవలం 7628 ప్లాట్లు మాత్రమే రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని వెల్లడించారు. 29,233 మంది రైతులకు ప్లాట్లు అలాట్‌మెంట్ జరిగిందన్నారు. 312 కోర్టు కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.వీధి పోటు, ఎన్‌ఆర్‌ఐల వల్ల కొన్ని రిజిస్ట్రేషన్‌లు జరగలేదని చెప్పుకొచ్చారు. ఉండవల్లిలో భూమి ఇచ్చిన రైతులకు త్వరలో లాటరీ విధానంలో ప్లాట్లు కేటాయిస్తామని ప్రకటించారు. ఆర్ 5 జోన్‌పై న్యాయ తీసుకుంటున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# రోజాపై టీడీపీ నగరి నేతల ఫైర్



**తిరుపతి, డిసెంబర్ 13:** మాజీ మంత్రి రోజాపై టీడీపీ నగరి నేతలు నిప్పులు చెరిగారు. నగరిలో తాము పెట్టిన భిక్షే రోజా రాజకీయ జీవితమన్నారు. ఇక జీవితంలో రోజా నగరిలో గెలవలేదని స్పష్టం చేశారు. తాము పార్టీ మారడానికి రోజానే కారణమని ఫైర్ అయ్యారు. రోజా ఫ్రస్టేషన్‌లో మదమెక్కి మాట్లాడుతోందంటూ టీడీపీ నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం నాడు.. మాజీ శ్రీశైలం బోర్డు చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి, వడమాలపేట జడ్పీటీసీ మురళీధర్ రెడ్డి, విజయపురం ఎంపీపీ లక్ష్మీపతిరాజు, నింద్ర ఎంపీపీ భాస్కర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రోజాపై విమర్శలు గుప్పించారు.నగరిలో తాము పెట్టిన భిక్షే రోజా రాజకీయ జీవితమని మాజీ శ్రీశైలం బోర్డు చైర్మన్ చక్రపాణి రెడ్డి అన్నారు. ఎంపీపీ ఎన్నికలు న్యాయబద్ధంగానే జరిగాయన్నారు. ఓ అబ్బకు పుట్టావా అంటూ రోజా మాట్లాడటం బాధాకరమన్నారు. 'రోజా నువ్వు ఎవరికి పుట్టావో తెలుసుకో.. నువ్వు టెస్ట్ చేసుకో.. నువ్వు ఒక ఆడదానివేనా. నగరి నియోజకవర్గ చరిత్రలో అత్యంత దారుణంగా ఓడిపోయింది నువ్వే' అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇక జీవితంలో రోజా నగరి నియోజకవర్గంలో గెలవదని హెచ్చరించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో తమ సత్తా ఏంటో చూపిస్తామని చక్రపాణి రెడ్డి స్పష్టం చేశారు.

# రైతుల ఇష్యూపై కేంద్రమంత్రి పెమ్మసాని క్లారిటీ



**అమరావతి, డిసెంబరు13 :** అమరావతి రైతులతో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఇటీవల సమావేశం అయ్యారు. ఈ మీటింగులో జరిగిన చిన్న ఇష్యూపై క్లారిటీ ఇచ్చారు. ఈ ఇష్యూ జరగడానికి గల కారణాలపై (శనివారం) మీడియాతో మాట్లాడారు పెమ్మసాని. అన్నదాతలతో సమావేశం ప్రారంభించే ముందు కొన్నిసూచనలు చేశానని ప్రస్తావించారు పెమ్మసాని చంద్రశేఖర్.సీరియస్ విషయంపై చర్చ జరుగుతోందని.. ప్రశాంతంగా ఉండాలని.. ఎవరూ అనవసరంగా డిస్టర్బ్ చేయొద్దని తాను మూడుసార్లు చెప్పానని గుర్తుచేశారు. సీరియస్ ఇష్యూ జరుగుతుంటే.. యూట్యూబ్ వీడియోలు, ఫోన్‌లో మాట్లాడవద్దని తాను సూచించానని తెలిపారు. కానీ కొంతమంది చెప్పినా పట్టించుకోకపోవడంతో తాను ఇలా చేయొద్దని వారించానని పేర్కొన్నారు. అయినా కొంతమంది యూట్యూబ్ వీడియోలు చూశారని.. వేలమంది రైతులకు సంబంధించిన విషయం చర్చిస్తుంటే ఇలా చేస్తే ఎలా అని ప్రశ్నించారు పెమ్మసాని చంద్రశేఖర్.దేనికైనా ఓ పద్ధతి ఉంటుందని.. ఇష్టం వచ్చినట్లుగా చేస్తే ఎలా అని అడిగారు. రైతన్నలతో జరిగిన ఈ సమావేశంలో ఇంకో వ్యక్తి నాలుగుసార్లు మాట్లాడారని.... ప్రతిసారి ఆయనే మాట్లాడతానంటే ఎలా.. మిగతా వారికి కూడా అవకాశం ఇవ్వాలి కదా అని ప్రశ్నించారు. ఏదైనా సీరియస్ ఇష్యూ జరుగుతుంటే రూల్స్ పాటించాలని సూచించారు. ఎవరైనా కొన్ని రూల్స్ పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. చిన్న, సన్నకారు రైతులు శని ఆదివారాల్లో తన కార్యాలయానికి ఎప్పుడైనా రావచ్చని తెలిపారు. అన్నదాతల సమస్యలు తనకు నేరుగా చెప్పవచ్చని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

# కర్నూలులో అతిపెద్ద పరిపాలనా భవనం: మంత్రి ఆనం



**కర్నూలు, డిసెంబర్ 13:** విజయవాడ తరువాత కర్నూలులో అతిపెద్ద పరిపాలన భవనం ఏర్పాటు చేశామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. నగరంలో ఏపీ దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిపాలన భవన సముదాయాన్ని రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, టీజీ భరత్ (శనివారం) ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను దేవాదాయ శాఖలో 95శాతం అమలు చేశామని చెప్పారు. వైదిక, ఆగమ శాస్త్రం ద్వారా ఉత్సవాలు, పూజా కార్యక్రమాలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో ఇచ్చిందని తెలిపారు.వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి నిర్యాణం రోజును ప్రభుత్వ అధికార కార్యక్రమంగా నిర్ణయించారని అన్నారు. అర్చకులకు కనీస వేతనం కింద రూ.15 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. వేద విద్య నేర్చుకున్న వారికి సంభావన రూపంలో రూ.3 వేలు ఇస్తున్నామన్నారు. టెంపుల్ టూరిజం డెవలప్‌మెంట్ కోసం మంత్రుల కమిటీ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆలయ భూములను పరివేక్షణ చేయడానికి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశామన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం రిటైర్డ్ ఐఎస్‌ఐను నియమించామని అన్నారు. పురాతన ఆలయాలను పునర్నిర్మాణం చేపట్టాలని నిర్ణయించామని.. రూ. 595 కోట్లతో 490 ఆలయాలను పునర్నిర్మాణం చేయబోతున్నామని వెల్లడించారు. 888 జీవో అమలుపై నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.మా ప్రభుత్వంతోనే సాధ్యం: మంత్రి టీజీ భరత్గత ప్రభుత్వంలో అన్నీ శంకుస్థాపనలకే పరిమితమయ్యాయని.. కూటమి ప్రభుత్వం వచ్చాక అన్నింటినీ పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తున్నామని మంత్రి టీజీ భరత్ అన్నారు. రూ. 5 కోట్లతో దేవాదాయశాఖ పరిపాలన భవనం ప్రారంభించామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నామని చెప్పారు. అభివృద్ధి తమ ప్రభుత్వంతోనే సాధ్యమని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వమే కొనసాగితే రాష్ట్రం అభివృద్ధిలో దేశంలో టాప్‌లో ఉంటుందని తెలిపారు. రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని మంత్రి టీజీ భరత్ వెల్లడించారు. కాగా.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గౌరు చరితా రెడ్డి, దస్తగిరి, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, జిల్లా కలెక్టర్ డా.సిరి, శ్రీశైలం ఆలయ ఈవో శ్రీనివాస్ రావు, చైర్మన్ రమేష్ నాయుడు, డైరెక్టర్లు, పాల్గొన్నారు.

# ఏపీఎస్‌ఆర్టీసీ ఉద్యోగులకు తీపికబురు ఇకపై ఉచితంగానే, ఆ డబ్బులు త్వరలోనే



ఏపీలో ఆర్టీసీ ఉద్యోగులకు ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు తీపికబురు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఆర్టీసీ ఎన్‌ఎంయూఏ ద్వితీయ రాష్ట్ర మహాసభలకు ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఎండీ ద్వారకా తిరుమలరావు, ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు విద్యాసాగర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమం గురించి, ప్రభుత్వం చేస్తున్న సహాయం గురించి వివరించారు. గతంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం వల్ల అనేక ఇబ్బందులు వచ్చాయని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు అన్నారు. అయితే, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అండగా నిలబడి, ఆ సమస్యలన్నింటినీ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తోందని ఆయన తెలిపారు. ప్రభుత్వ సహకారంతోనే ఆర్టీసీ సంస్థ వివిధ బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి తీసుకున్న అప్పులను సకాలంలో చెల్లిస్తోందని ఆయన వివరించారు.ఏపీఎస్‌ఆర్టీసీలో స్త్రీ శక్తి పథకం విజయవంతంగా అమలు అవుతోందన్నారు ద్వారకా తిరుమలరావు. ఆర్టీసీ సిబ్బంది చేసిన కృషిని ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారన్నారు. ఇటీవల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు 7 శాతం పెరిగాయని ద్వారకా తిరుమలరావు తెలిపారు. అయితే, ఏపీఎస్‌ఆర్టీసీలో మాత్రం ప్రమా దాలు 9 శాతం తగ్గాయని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇది ఆర్టీసీ సిబ్బంది అప్రమత్తతకు నిదర్శనమని ఆయన అన్నారు. సీఎం చంద్రబాబు ఆమోదంతో ఆర్టీసీలో 7,000 మంది ఉద్యోగులకు పదోన్నతులు లభించాయని తిరుమలరావు వెల్లడించారు. అలాగే, రిటైర్ అయిన ఉద్యోగులకు గతంలో రద్దు చేసిన ఈహెచ్‌ఎస్ (ను ఈ ప్రభుత్వం తిరిగి పునరుద్ధరించిందని ఆయన తెలిపారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని దీని ద్వారా స్పష్టమ వుతోందని ఆయన అన్నారు.ఆర్టీసీ రిటైర్డ్, సర్వీస్ ఉద్యోగులకు దీర్ఘకాలిక వ్యాధులకు ఉచిత మందులు అందించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఎండీ తెలిపారు. ఉద్యోగులకు భరోసా కల్పించే దిశగా, 1/2019 సర్క్యులర్ను అమలు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఆర్టీసీ ఉద్యోగులకు రావాల్సిన ఎస్బీటీ బకా యిలను వీలైనంత త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 7 అత్యాధునిక డిస్పెన్సరీలను నిర్మించినట్లు ఎండీ తెలిపారు. ప్రయాణికులకు మరింత నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని సిబ్బందిని ఆయన ప్రోత్సహించారు. ముఖ్యంగా, స్త్రీ శక్తి పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ఉద్యోగులు కృషి చేయాలని సూచించారు.

# చంద్రబాబు విధానాలే నా విజయానికి కారణం



**అమరావతి, డిసెంబర్ 13:** ఏ రాష్ట్రంలో లేని విధంగా నూతన పారిశ్రామిక విధానాన్ని ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఏపీ చాంబర్స్ బిజినెస్ ఎక్స్ పోలో మంత్రి మాట్లాడుతూ.. పాతికేళ్ళ క్రితం చంద్రబాబు ఎలా ఆలోచించారో చూశామని.. ఐటీకి భవిష్యత్తు ఉంటుందని, నాటి యువతను ప్రోత్సహించారని గుర్తుచేశారు. అవసరమైన మౌళిక సదుపాయాలను ఆ నాడు ఏర్పాటు చేశారని తెలిపారు. తాను ఐటీ రంగంలో 16 ఏళ్ళు రాణించానంటే చంద్రబాబు నాయుడు ఆనాడు ఏర్పాటు చేసిన విధానాలే కారణమని చెప్పుకొచ్చారు. ప్రతీ ప్రొడక్ట్ కూడా భారత సమాజంలో విక్రయించే అవకాశం ఉంటుందని.. ప్రపంచంలో వాడే ప్రతీ వస్తువు భారత్‌లో వినియోగిస్తారని తెలిపారు.భారత్ వైపు ప్రపంచం చూస్తోందన్నారు. భారత్‌లో పెట్టుబడులు ఎలా పెట్టాలని.. భారత్ మార్కెట్‌లో ఎలా అడుగు పెట్టాలనే దానిపై ప్రపంచ దేశాలు చూస్తున్నాయని వెల్లడించారు. ఈ మేరకు ఎన్డీఏ ప్రభుత్వం, ప్రధాని పని చేస్తున్నారని అన్నారు. డ్రోన్ టెక్నాలజీ, ఏరో స్పేస్, బయో టెక్నాలజీ ఇలా అనేక రంగాల్లో క్లస్టర్‌లను ఏర్పాటు చేశారని మంత్రి తెలిపారు. చంద్రబాబు నాయుడు పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా పని చేస్తున్నారన్నారు. చిన్న తరహా పరిశ్రమలు అన్నీ ఆ దిశగా అడుగులు వేయాలని.. పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని సూచనలు చేశారు.పెద్ద పరిశ్రమలు వచ్చే దగ్గర చిన్న తరహా పరిశ్రమలకు అవకాశాలు ఉన్నాయని.. వాటిని చిన్న తరహా పరిశ్రమల పారిశ్రామిక వేత్తలు వినియోగించుకోవాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తులకు భారత్‌లో మంచి డిమాండ్ ఉందని.. అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గట్టుగా పని చేయాలన్నారు. భారత్‌లో అగ్రికల్చర్ ప్రొడక్ట్స్ ఎక్కువగా తయారు అవుతాయని.. వీటికి అంతర్జాతీయ మార్కెట్ కల్పించే దిశగా అడుగులు వేయాలని చెప్పుకొచ్చారు. స్థానిక ఉత్పత్తులను గుర్తించి వాటికి తగ్గట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు.రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు వెళ్లి.. ఉన్న సమస్యలు అక్కడ వివరిస్తే.. పారిశ్రామిక భవిష్యత్తుకు కావాల్సిన పరిష్కారాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇటువంటి సిద్ధాంతం ప్రపంచంలో జర్మనీలో ఉందన్నారు. విద్యార్థులను పారిశ్రామిక రంగానికి అనుసంధానం చేసే వ్యవస్థ ఇది అని తెలిపారు. మంత్రి నారా లోకేష్.. ఈ వ్యవస్థను దగ్గర ఉండి మానిటర్ చేస్తూ ఒక ఐఏఎస్ ఆఫీసర్‌ను కేటాయించారని చెప్పారు. వెంచర్ క్యాపిటల్ క్రియేట్ చేసి.. మానిటైజ్ చేసే ఉద్దేశంతో ప్రభుత్వం ఏ విధంగా అడుగులు వేస్తుందో తెలుసుకోవాలని అన్నారు.ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త విధానాన్ని అందరూ వాడుకోవాలని... ఆచరణలో పెట్టాలని అన్నారు. మీ ఐడియాకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కార్యరూపం ఇస్తుందన్నారు. రుణ, మార్కెట్, ప్రాజెక్ట్ తయారీ సహా ఇతర సహకారాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. మార్కెట్‌ను ఏ విధంగా పెంచుకోవాలనే దానిపై అందరూ కృషి చేయాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు.

# పులులు, సింహాలన్నారు గ్రామ సింహాలయ్యారు



**అమరావతి, డిసెంబర్ 13:** మాజీ మంత్రి కొడాలి నానికి కార్మికశాఖ మంత్రి సుభాష్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి సంతోషం కోసం కొడాలి నాని నోటికి వచ్చినట్టు బూతులు మాట్లాడారని మండిపడ్డారు. రెడ్ బుక్ పేరెత్తితేనే గజగజ లాడిపోతున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. అవాకులు చవాకులు పేలాటం ఎందుకు ఇప్పుడు డైపర్లు వేసుకు తిరగడం ఎందుకు అంటూ ఎద్దేవా చేశారు. పులులు, సింహాలు అంటూ ఇప్పుడు గ్రామ సింహాలుగా మారిపోయారంటూ సెటైరికల్ కామెంట్స్ చేశారు. ముందు యోగా, వాకింగ్ చేసి ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకో అంటూ కొడాలి నానికి హితవుపలికారు. మెడికల్ కాలేజీల విషయంలో వైసీపీ నేతల సంతకాల సేకరణ ఓ బోగస్ అని అన్నారు. వైసీపీ కార్యకర్తలు సంతకాలు పెట్టి పెట్టి వాళ్ళ చేతులు పడిపోతున్నాయంటూ ఎద్దేవా చేశారు. 151 యొక్క సీట్ల నుంచి 11 సీట్లకు ఎందుకు దిగజారేమో సంతకాల సేకరించాలని అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి విషయంలో విశాఖ దూసుకుపోతోందన్నారు. వైసీపీ హయాంలో విశాఖను గంజాయి హబ్‌గా, కబ్జాలకు కేంద్రంగా మార్చారని మండిపడ్డారు. విశాఖ అభివృద్ధిని చూసి వైసీపీ నేతలు ఓర్చుకోలేకపోతున్నారని ఫైర్ అయ్యారు. కక్ష సాధింపు చర్యలలో భాగంగా చంద్రబాబుపై పెట్టిన కేసులు ఒక్కొకటిగా వీగిపోతున్నా యని తెలిపారు. చంద్రబాబుని చూసి నేర్చుకుంటే ఇంకో 25 సంవత్సరాల తర్వాత అయినా అధికారం కోసం పోటీపడే అవకాశం ఉంటుంది అంటూ మంత్రి సుభాష్ పేర్కొన్నారు.

# మాటలతో యుద్ధాలు గెలవలేం - పాకిస్థాన్‌కు సీడీఎస్ చురక



భారత్‌తో జరిగిన ఘర్షణలో తామే గెలిచామని చెప్పుకుంటున్న పాకిస్థాన్‌కు సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ గట్టి కౌంటర్ ఇచ్చారు. మాటలతో యుద్ధాలు గెలవలేరని, ఆచరణాత్మక చర్యలతోనే గెలుపు సాధ్యమవుతుందని చురకలు అంటించారు. శనివారం హైదరాబాద్‌లోని దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో జరిగిన కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్‌లో మాట్లాడుతూ ఆయన పాకిస్థాన్?కు చురకలంటించారు.క్రమశిక్షణ, కచ్చితమైన ప్రణాళిక, వేగంగా తీసుకునే నిర్ణయాలను అమలు చేయడం ద్వారా అసలైన దృఢత్వం లభిస్తుందని సీడీఎస్ అన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు తీవ్ర నష్టం వాటిల్లింది. కానీ ఇంకా తామే విజయం సాధించామంటూ ఆ దేశం డప్పు వేసుకుంటోంది. ఈ నేపథ్యంలోనే సీడీఎస్ పాక్?పై తనదైన రీతిలో కౌంటర్ ఇచ్చారు. బలహీన వ్యవస్థల కారణంగా ప్రపంచంలోని పలు ప్రాంతాలు (పాకిస్థాన్?) అస్థిరత్వంతో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. దానివల్ల తరచూ అభద్రత, ఘర్షణాత్మక పరిస్థితులు కనిపిస్తుంటాయని అన్నారు. "అదే సమయంలో భారత్‌కు స్థిరమైన ప్రజాస్వామ్య వ్యవస్థ ఉంది. భారత్‌కు ఉన్న బలం సాయుధ దళాల నైపుణ్యం, దృఢమైన వ్యవస్థలు. ప్రపంచవ్యాప్తంగా వస్తోన్న మార్పులను భారత బలగాలు సమర్థవంతంగా అందిపుచ్చుకుంటున్నాయి" అని సీడీఎస్? జనరల్ అనిల్ చౌహాన్ అన్నారు.భారత భవిష్యత్ పోరాట శక్తికి 'మూలస్తంభాలుబారతదేశ భవిష్యత్ పోరాట శక్తికి అనే మూడు మూలస్తంభాలు అవసరం. అవి 'సమిష్టితత్వం, ఆత్మనిర్భరత, ఆవిష్కరణ'- అని సీడీఎస్ అన్నారు. అలాగే కొత్తగా విధుల్లోకి చేరనున్న యువ అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. దేశ సేవకు తమ పిల్లల్ని అందించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఆపరేషన్ సిందూర్ ఆగలేదుఈ సందర్భంగా 'ఆపరేషన్ సిందూర్ ముగియలేదు. అది ఇంకా కొనసాగుతూనే ఉంటుంది. మీరు (యువ అధికారులు) వైమానిక దళంలో చేరుతున్నారు. కనుక మీరు 24 గంటలు, 365 రోజులూ అలర్ట్‌గా ఉండాలి" అని సీడీఎస్? సూచించారు. "ఈ అకాడమీలో క్యాడెట్లకు అత్యుత్తమ శిక్షణ అందించారు. విధుల్లో ఉన్నప్పుడు ఏమాత్రం నిర్లక్ష్యం పనికిరాదు. ఇక్కడ ఎవరు చేసే తప్పులకు వారే బాధ్యులు అవుతారు. ఒకప్పుడు యుద్ధాలు క్షేత్రస్థాయిలో మాత్రమే జరిగేవి. కానీ ఇప్పుడు టెక్నాలజీదే కీలకపాత్ర" అని అన్నారుజమ్మూకశ్మీర్?లోని పహల్గాంలోకి ఉగ్రవాదులు చొరబడి అమాయ కులైన హిందూ పురుషులను లక్ష్యంగా చేసుకు న్నారు. ఈ ఉగ్రదాడిలో 26 మంది పౌరులు మృతిచెందారు. దీనితో భారత్? ఆపరేషన్ సిందూర్ చేపట్టి, పాక్, పీవోకేల్లోని ఉగ్రస్థావ రాలను, ఉగ్రవాదులను మట్టుబెట్టింది. ఈ దాడుల్లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని 10 మంది హతమయ్యారు. దీనికి ప్రతిగా పాక్? నేరుగా భారత్?పై దాడుల కు దిగింది. దానికి చైనా సహా కొన్ని ముస్లిం దేశాలు సపోర్ట్ చేసినప్పటికీ, భారత బలగాలు రంగంలోకి దిగి పాకిస్థాన్?కు గట్టిగా బుద్ధిచెప్పాయి. దీనితో కాళ్ల బేరానికి వచ్చి కాల్పుల విరమణకు ప్రతిపాదించింది. సహజంగానే శాంతికాముక దేశమైన భారత్?, అందుకు అంగీకరించింది. అయితే పాక్ బుద్ధి మారలేదు. ఈ ఘర్షణలో తామే గెలిచామని ప్రపంచమంతా డప్పుడు వేసుకుంటోంది. ఈ నేపథ్యంలో సీడీఎస్? పాక్?కు పరోక్షంగా గట్టి కౌంటర్ ఇచ్చారు.

# తిరువనంతపురం కార్పొరేషన్ బీజేపీ కైవసం



**తిరువనంతపురం:** కేరళలోని తిరువనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌కు జరిగిన ఎన్నికల్లో అధికార లెఫ్ట్ డెమోక్రటక్ ఫ్రెంట్ , కాంగ్రెస్ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ ఫ్రంట్ గట్టి దెబ్బ తగిలింది. భారతీయ జనతా పార్టీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ విజయకేతనం ఎగురవేసింది. 101 వార్డులకు జరిగిన ఎన్నికల్లో 50 వార్డులను బీజేపీ కైవసం చేసుకుంది. ఎల్‌డీఎఫ్ 29 వార్డుల్లో గెలుపు సాధించగా, 19 వార్డులను యూడీఎఫ్ సొంతం చేసుకుంది. రెండు వార్డుల్లో ఇండిపెండెంట్లు గెలిచారు.తిరువనంతపురంలో ఇంతకుముందు 2020లో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగగా, ఎల్‌డీఎఫ్ 52 వార్డులు గెలుచుకుని విజయకేతనం ఎగురవేసింది. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే 33 వార్డులు, యూడీఎఫ్ 10 వార్డులు దక్కించుకున్నాయి.కాగా, వచ్చే ఏడాది కేరళ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉండగా తాజాగా జరిగిన తిరువనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌కు జరిగిన ఎన్నికల్లో బీజేపీ గెలుపు సాధించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. 45 ఏళ్ల తర్వాత కామ్రేడ్ల కోటలో బీజేపీ పాగా వేయడం రాజకీయవర్గాల్లో ఆసక్తిని కలిగిస్తోంది.

# లియోనల్ మెస్సికి సారీ చెప్పిన సీఎం మమతా బెనర్జీ



**కోల్‌కతా:** ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సి భారత పర్యటనకు వచ్చిన సంగతి తెలిసిందే. మూడు రోజుల పాటు ఆయన ఇండియాలో పర్యటించనున్నారు. శనివారం కోల్‌కతాతో పాటు హైదరాబాద్‌లో ఆయన పర్యటించనున్నారు. ఈ ఉదయం కోల్‌కతాలో ఏర్పాటు చేసిన తన విగ్రహాన్ని వర్చువల్‌గా ఆవిష్కరించారు. అనంతరం సాల్ట్ లేక్ స్టేడియానికి ఆయన వెళ్లారు. కేవలం 10 నిమిషాలు మాత్రమే ఆయన అక్కడ ఉన్నారు. ఆ వెంటనే అక్కడినుంచి వెళ్లిపోయారు. ఆయనను చూడ్డానికి వచ్చిన ఫ్యాన్స్ తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. మ్యాచ్ ఆడతానని చెప్పి ఆడకుండా వెళ్లిపోయాడని ఫ్యాన్స్ తీవ్ర స్థాయిలో రెచ్చిపోయారు.ఆగ్రహం వ్యక్తం చేస్తూ స్టేడియంలో కుర్చీలు విరగ్గగొట్టారు. విరగ్గొట్టిన కుర్చీలను సాల్ట్ లేక్ స్టేడియంలోని ట్రాక్‌పై పడేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక, ఈ సంఘటనపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. మెస్సికి క్షమాపణ చెప్పారు. ఈ మేరకు ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'సాల్ట్ లేక్ స్టేడియంలో నిర్వాహణ లోపం గురించి తెలిసి షాక్‌కు గురయ్యాను. బాధ కూడా వేసింది. నేను స్టేడియానికి వస్తూ ఉన్నా ను. లియోనల్ మెస్సి, స్పోర్ట్స్ లవర్స్, మెస్సి ఫ్యాన్స్‌కు క్షమాపణ చెబుతున్నాను.ఈ సంఘటనపై నేను ఎంక్వైరీ కమిటీ వేస్తున్నాను. కమిటీ ఈ సంఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తుంది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకుంటాము. మరో సారి స్పోర్ట్స్ లవర్స్‌కు నా హృదయ పూర్వక క్షమాపణలు చేబుతున్నాను' అని ఆమె అన్నారు. కాగా, మరికాసేపట్లో మెస్సి హైదరాబాద్ బయలుదే రుతారు. రాత్రి ఏడు గంటల సమయంలో ఉప్పల్ స్టేడియంలో జరిగే ఫుట్‌బాల్ మ్యాచ్‌లో పాల్గొంటారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మెస్సితో ఫుల్‌బాల్ ఆడనున్నారు.

# ఢిల్లీలో తీవ్ర వాయు కాలుష్యం స్టేజ్-3 ఆంక్షలు అమల్లోకి



**ఢిల్లీ :**దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం డేంజర్ బెల్స్ మోగిస్తోంది. గాలి నాణ్యత రోజురోజుకూ క్షీణిస్తోంది. శనివారం ఉదయం ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలో వాయు కాలుష్యం ప్రమాదకరస్థాయిలో నమోదైంది. 18 మానిటరింగ్ స్టేషన్లలో ఏక్యూఐ లెవెల్స్ 400కిపైగానే నమోదయ్యాయి. తీవ్ర వాయు కాలుష్యం నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. రాజధాని నగరంలో ఆంక్షలు అమల్లోకి తెచ్చారు.తీవ్ర వాయు కాలుష్యం నేపథ్యంలో ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలో జీఆర్ఏపీ స్టేజ్-3 ఆంక్షలు అమలు చేస్తున్నట్లు అధికారులు శనివారం తెలిపారు. అనవసరమైన నిర్మాణాలు, కూల్చివేత పనులు, రాత్రి క్రషింగ్, మైనింగ్ కార్యకలాపాలపై నిషేధం విధించారు. అంతేకాదు డీజిల్‌తో నడిచే పాత వాహనాలకు ఢిల్లీలోకి ప్రవేశం లేదు. మరోవైపు విద్యాసంస్థలకు కూడా ప్రభుత్వం కీలక విజ్ఞప్తి చేసింది. హైబ్రిడ్ పద్ధతిని అవలంభించాలని సూచించింది. ఐదవత తరగతి వరకూ పిల్లలకు ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించాలని సూచించింది. ఢిల్లీ-ఎన్సీఆర్‌లోని కార్యాలయాలు 50 శాతం సిబ్బందితో మాత్రమే పనిచేయాలని సూచించింది.కాలుష్య కోరల్లో ఢిల్లీసెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రకారం.. శనివారం ఉదయం ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలోని 18 మానిటరింగ్ స్టేషన్లలో ఏక్యూఐ లెవెల్స్ 400కిపైగానే నమోదయ్యాయి. ఇవాళ ఢిల్లీలో ఓవరాల్ ఏక్యూఐ 387గా నమోదైంది. వజీర్‌పూర్‌లో అత్యధికంగా ఏక్యూఐ లెవెల్స్ 443గా నమోదయ్యాయి. ఆ తర్వాత జహంగీర్‌పురిలో 439, వివేక్ విహార్‌లో 437, రోహిణి, ఆనంద్ విహార్ ప్రాంతాల్లో ఏక్యూఐ లెవెల్స్ 434 చొప్పున, అశోక్ విహార్‌లో 431, సోనియా విహార్, డీటీయూలో 427 చొప్పున, నరేలాలో 425, బవానా ప్రాంతంలో 424, నెహ్రూ నగర్‌లో 421, పట్పర్‌గంజ్‌లో 419, ఐటీవోలో 417, పంజాబీ బాగ్‌లో 416, ముండ్కా ప్రాంతంలో 415, బురారీ క్రాసింగ్ వద్ద 413, చాందినీ చౌక్ ఏరియాలో 412, ఢిల్లీ యూనివర్సిటీ నార్త్ క్యాంపస్ ప్రాంతంలో 401గా ఏక్యూఐ లెవెల్స్ నమోదయ్యాయి. ఎన్సీఆర్ ప్రాంతంలోనూ వాయు కాలుష్యం ప్రమాదకరస్థాయిలోనే ఉంది. నోయిడాలో ఏక్యూఐ స్థాయిలు 422గా నమోదయ్యాయి.

# మ్యాచ్ ఆడకుండా వెళ్లిపోయిన మెస్సి ఫ్యాన్స్ ఆగ్రహం



**కోల్‌కతా:**గోట్ ఇండియా టూర్‌లో భాగంగా ప్రపంచ లెజెండ్ ఫుడ్‌బాల్ ప్లేయర్ లియోనెల్ మెస్సీ శనివారం కోల్‌కతాలోని స్టాల్‌లేక్ స్టేడి యానికి వచ్చారు. ఇక్కడ నిర్వహించిన గోట్ ఈవెంట్‌లో ఆయన పాల్గొన్నారు. అయితే మెస్సీ టూర్‌గో భాగంగా స్టేడియ ంలో ఫ్రెండ్లీ మ్యాచ్ ఉంటుందని నిర్వాహకులు ప్రకటించడంలో మెస్సీ మ్యాచ్ చూసేందుకు భారీగా అభిమానులు తరలివచ్చారు. కానీ అక్కడికి వచ్చిన మెస్సీ ఎలాంటి మ్యాచ్ ఆడలేదు. కేవలం ప్రేక్షకు లకు అభివాదం మాత్రమే చేసి వెళ్లిపోయారు. దీంతో మెస్సీ మ్యాచ్ చూద్దామని వచ్చిన ఫ్యాన్స్ తీవ్ర నిరాశ చెందారు. నిర్వాహకుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ..స్టేడియంలోకి వాటర్ బాటిళ్లు, కుర్చీలు విసిరేశారు. ప్లెక్సీలు, కటౌట్‌లు చించేవారు. కొన్నింటింని అంటించేశారు.దీందో పరిస్థితిని అదుపు చేసేందుకు పోలీసులు రంగంలోకి దిగి ఫ్యాన్స్‌ను అడ్డుకున్నారు. ఇక ఘటనపై ఫ్యాన్స్ మాట్లాడుతూ.. మెస్సీని చూసేందుకు పక్క రాష్ట్రం నుంచి వచ్చామని.. ఒక్కో టికెట్‌ను రూ.5 నుంచి 45 వేల ఖచ్చు చేశామని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటి కనీసం ఆయన్ను ప్రత్యక్షంగా చూడలేని పరిస్థితి నెలకొందని మండిపడ్డారు.సీఎం క్షమాపణలుఇదిలా ఉండగా ఈ సంఘటన రాష్ట్ర గవర్నర్ సీరియస్ అయ్యారు. మీ టూర్ ఏర్పాట్లపై నివేదిక ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. దీంతో ఈ ఘటనపై బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కూడా స్పందించారు. మెస్సీ టూర్‌లో జరిగిన గందరగోళానికి క్షమించాలని ఆమె అభిమానులను కోరారు. అలాగే మెస్సీ టూర్‌లో నిర్వహణ లోపంపై విచారణకు ఆదేశించారు. ఇందుకోసం ఒక కమిటీని సైతం ఏర్పాటు చేశారు.తెలంగాణ పోలీసుల అప్రమత్తం ఇక మెస్సీ కోల్‌కతా టూర్‌లో జరిగిన గందరగోళంతో తెలంగాణ పోలీసులు అప్రమత్తమయ్యారు. శంషాబాద్ ఎయిర్పోర్టులో దిగిన నిమిషం నుంచి మళ్లీ వెళ్లేంతవరకు మూడంచల బద్ధతను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం జెడ్ కేటగిరి భద్రతతో పాటు ప్రత్యేక బలగాల మోహరించారు. 20 వెహికల్స్ కాన్వా య్‌తో మెస్సీని ఎయిర్ పోర్టు నుంచి ఉప్పల్ స్టేడియంకు తీసుకెళ్లనున్నారు. ఆ తర్వాత మెస్సీ వెళ్లనున్న పలక్నామా ప్యాలెస్ దగ్గర సైతం భారీ భద్రతను పోలీసులు ఏర్పాటు చేశారు. ఆయన హైదరాబాద్.. తిరిగి వెళ్లేంత వరకు ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అన్ని భద్రతా ప్రమాణాలను పోలీసులు పాటిస్తున్నారు.

# మెరుగుపడిన ఇండిగో కార్యకలాపాలు రోజుకు 2 వేల విమానాల రాకపోకలు



**న్యూఢిల్లీ:** ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో కార్యకలాపాలు మళ్లీ సాధారణ స్థితికి చేరుకున్నాయి. వరుసగా రెండో రోజు కూడా 2 వేలకుపైగా విమానాలను నడిపినట్లు కంపెనీ ఒక ప్రకటనలో వెల్లడించింది. గత ఐదు రోజులుగా కొనసాగుతున్నాయని, ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సవరించిన షెడ్యూల్ ప్రకారం నడుపుతున్నామని ఇండిగో తెలిపింది.సంస్థ నిర్వహిస్తున్న మొత్తం 138 గమ్యస్థానాలకు విమాన సర్వీసులు అందుబాటులో ఉన్నాయని, సమయపాలన కూడా సాధారణ స్థాయికి చేరిందని ఇండిగో పేర్కొంది. కాగా ఈ నెల ప్రారంభంలో ఇండిగో విమాన సర్వీసుల్లో తీవ్ర అంతరాయాలు ఏర్పడ్డాయి. దేశవ్యాప్తంగా విమానాశ్రయాల్లో వేల మంది ప్రయాణికులు చిక్కుకుపోయారు. డిసెంబర్ 8న 1,700కి పైగా విమానాలు నడిపిన ఇండిగో, ఆ సంఖ్యను క్రమంగా పెంచుకుంటూ వచ్చింది.డిసెంబర్ 12న 2,050కి పైగా విమానాలను ఆపరేట్ చేయగా కేవలం రెండు సర్వీసులు మాత్రమే సాంకేతిక కారణాలతో రద్దయ్యాయని కంపెనీ తెలిపింది. డిసెంబర్ 13న కూడా 2,050కి పైగా విమానాలు నడుపాలన్నా అంచనాలకు ఇండిగో చేరువైంది. కార్యకలాపాలలో వైఫల్యానికి గల కారణాలను విశ్లేషించడానికి 'చీఫ్ అడ్వైజర్స్ ఎల్ఎల్‌సీ' అనే స్వతంత్ర కన్సల్టెన్సీని నియమించినట్లు సంస్థ వెల్లడించింది.

# బీజేపీ పనితీరుపై అమరీందర్ సింగ్ తీవ్ర అసంతృప్తి



**న్యూఢిల్లీ:** భారతీయ జనతా పార్టీ పనితీరుపై ఆ పార్టీ సీనియర్ నేత, పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి కెప్టెన్ అమరీందర్ సింగ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బీజేపీలో ప్రధాన నిర్ణయాలన్నీ ఢిల్లీలోనే తీసుకుంటారని, తనవంటి సీనియర్ నేతల అభిప్రాయాలను అడగటం లేదని ఒక ప్రముఖ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. కాంగ్రెస్‌లో అభిప్రాయాలను వ్యక్తం చేయడం సరళతరంగా ఉంటుందని, సంప్రదింపుల తరహా రాజకీయాలను ఆ పార్టీ కొనసాగిస్తుంటుందని చెప్పారు.'బీజేపీలో క్షేత్రస్థాయి నేతలను చాలా అరుదుగానే సంప్రదిస్తారు. 60 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్నప్పటికీ పార్టీలో ఏ ఒక్కరూ నా సలహాలు అడగడం లేదు. నిర్ణయాలన్నీ ఢిల్లీలోనే తీసుకుంటున్నారు' అని అమరీందర్ సింగ్ చెప్పారు. అయితే కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి చేసే అవకాశాలను ఆయన తోసిపుచ్చారు. ముఖ్యమంత్రి పదవి నుంచి కాంగ్రెస్ పార్టీ తనను తొలగించడం ఇప్పటికీ బాధిస్తూనే ఉందని, ఆ పార్టీలో తిరిగి చేరేది లేదని చెప్పారు.బీజేపీ అంతర్గత వ్యవహారాలపై అమరీందర్ సింగ్ అసంతృప్తి వ్యక్తం చేసినప్పటికీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ప్రశంసించారు. పంజాబ్ రాష్ట్ర సంక్షేమం కోసం పని చేసేందుకు మోదీ సిద్ధంగా ఉన్నారని చెప్పారు. పంజాబ్‌లో బీజేపీ అవకాశాలపై అడిగినప్పుడు, శిరోమణి అకాలీదళ్, బీజేపీ కలిసి పనిచేస్తేనే రాష్ట్రంలో పార్టీ పరిస్థితి పటిష్టమవుతుందని అన్నారు. పొత్తు లేకుండా పంజాబ్‌లో బీజేపీ తన పరిధిని విస్తరించుకోవడం కష్టమని తెగేసిచెప్పారు.సిద్ధూ దూరంగా ఉంటేనే మంచిది.సిద్ధూ తిరిగి చురుకుగా రాజకీయాల్లోకి వచ్చే అవకాశాలపై అమరీందర్ స్పందిస్తూ, సిద్ధూ రాజకీయాలకు దూరంగా ఉండటం, క్రికెట్ కామెంటరీపై దృష్టి సారించడం మంచిదని అన్నారు. కలిసి ప్రభుత్వంలో ఉన్నప్పుడు రెండు మంత్రిత్వ శాఖలు ఇచ్చామని, అందులో ఒకటి శక్తివంతమైన మంత్రిత్వ శాఖ అనీ, అయినప్పటికీ ఆయన అసంతృప్తితోనే వ్యవహరించారని చెప్పారు. 'ఆయన ఎప్పుడూ ఫిర్యాదులు చేస్తూనే ఉండేవారు. ఎట్టకేలకు రిజైన్ కూడా చేశారు. ఎప్పుడూ ఆయన బాధ్యత తీసుకోలేదు. నెలల తరబడి ఆయన ఫైళ్లు పెండింగ్‌లో ఉండేవి. సూటిగా చెప్పాలంటే ఆయన ఆ పదవికి తగడు' అని అమరీందర్ అన్నారు.

# హెచ్-1బీ వీసా ఫీజు పెంపును వ్యతిరేకిస్తూ కోర్టులో కేసు వేసిన అమెరికా రాష్ట్రాలు

**న్యూయార్క్:** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ హెచ్-1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచిన విషయం తెలిసిందే. అయితే ట్రంప్ చర్యను ఖండిస్తూ అమెరికాలోని కొన్ని రాష్ట్రాలు కోర్టును ఆశ్రయించాయి. కాలిఫోర్నియాతో పాటు 19 రాష్ట్రాలు శుక్రవారం ట్రంప్ ఆదేశాలకు వ్యతిరేకంగా పరిహారం కేసు వేశాయి. విదేశీ నైపుణ్య వర్కర్ల జారీ చేసే హెచ్-1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచడాన్ని ఆయా రాష్ట్రాలు వ్యతిరేకించాయి.తాజాగా బోస్టన్ కోర్టులో కేసు వేశారు. సెప్టెంబర్‌లో ఫీజును పెంచిన విషయం తెలిసిందే. ఆ ఫీజుకు వ్యతిరేకంగా ఇప్పటికే బోస్టన్ కోర్టులో మూడు . దేశాధ్యక్షుడు రాజ్యాంగాన్ని విస్మరించరాదు అని ఆ రాష్ట్రాలు తమ పిటీషన్‌లో పేర్కొన్నాయి.

# పథకం పేరు మారిస్తే ప్రజలకు ఒరిగేదేంటి



**న్యూఢిల్లీ:**కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా మార్చింది. ఈ నిర్ణయంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకాగాంధీ స్పందించారు. ఉపాధి హామీ పథకం పేరును మార్చడంవల్ల ప్రజలకు చేకూరే ప్రయోజనం ఏమిటని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఇలాంటి చర్యలతో డబ్బు ఖర్చు తప్ప మరే ఉపయోగం లేదని విమర్శించారు. వంద రోజులు ఉపాధి కల్పించడం ద్వారా పల్లెప్రాంత పేదల జీవన ప్రమాణాలను మెరుగు పరచడం కోసం ఎన్నో ఏళ్లుగా అమలు చేస్తున్న ఈ పథకానికి ఇప్పుడు పేరు మార్చాల్సిన అవసరం ఏమిటో తనకు అర్థం కావడం లేదని అన్నారు. పథకం పేరు మార్చితే.. దానికి సంబంధించిన అన్ని కార్యాలయాలు, వస్తువులపై ఇప్పటికే ముద్రించిన పేర్లను మార్చాల్సి వస్తుందని ప్రియాంకాగాంధీ అన్నారు.ఇది ఖరీదైన ప్రక్రియ అని, చాలా డబ్బు ఖర్చు చేయాల్సి వస్తుందని ఆమె చెప్పారు. కాగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా మారుస్తూ శుక్రవారం కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే పనిదినాల సంఖ్యను 100 నుంచి 125కి పెంచింది. ఒక రోజుకు ఇచ్చే కనీస వేతనాన్ని రూ.240కి సవరించింది.

# భారతీయ ఆత్మను ఆవిష్కరించాలి !

పథకాలు, ఊళ్లు, పట్టణాలు, వీధుల పేర్లు అవసరాన్ని బట్టి మార్చడంలో తప్పులేదు. కొన్ని సందర్భాల్లో అవసరం కూడా. అయితే అవసరంలేని చోట కూడా మార్చడం సరికాదు. ఉపాధిహామీ పథకం పేరు ఇప్పుడు మారింది. దానిని పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా మార్చారు. దీనితో ఒరిగేదేమీ లేదు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉండగా దానిని మార్చడంలో ఔచిత్యం కనిపించడం లేదు.దేవ విభజన, స్వాతంత్రా÷-యనాంతరం అనేక పథకాలు, కట్టడాలు, కాలేజీలు, ఎయిర్‌పోర్టులకు రెహ్ఉ, ఇందిర, రాజీవ్ పేర్లే ఉన్నాయి. ముందుగా వీటిని మార్చాలి. దేశానికి ఈ ముగ్గురే ముఖ్యం కాదు. స్వాతంత్ర్యం కోసం ఎందరో ప్రాణత్యాగం చేశారు. వారి పేర్లు ప్రతిబింబించేలా చూడాలి. అలాగే వక్రీకరించిన చరిత్రను సక్రమంగా మార్చుకోవాలి. ఔరంగాబాద్‌ను శంభాజీనగర్‌గా మార్చడంలో ఔచిత్యం ఉంది. దేశానికి అవసరమైన పేర్లు మార్చాలే తప్ప ఇలా మార్చడంలో ఉన్న లాభమేంటో కేంద్రం వివరించాలి. ఇకపోతే ఇటీవల ఢిల్లీలో ప్రధాని కార్యాలయం సౌత్ బ్లాక్ పేరును మార్చారు. ఇది కొంతవరకు ఫర్వాలేదు. ప్రధాని నివాసం కర్తవ్య పథ్ అన్నది నేటివిటీకి తగ్గట్లుగా ఉంటుంది. వలసవాద మనస్తత్వం నుంచి మనం విముక్తి పొందాల్సిందే. ఇందులో ఎలాంటి అనుమానం అవసరం లేదు. 'వలసవాద మనస్తత్వం' నుండి విముక్తి పొందే చర్యల్లో భాగంగా మొఘల్స్ నుంచి బ్రిటిషర్ల వరకు మన ఉనికిని దెబ్బతీసేలా అనేక పథకాలు, పేర్లు పెట్టారు. చరిత్రను మార్చారు. వాటిని మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చరిత్రను మార్చకుండా మన తరానికి, భావి తరానికి భారత ఔన్నత్యాన్ని తెలియచేయలేము. తెలంగాణలో కూడా కొన్ని పేర్లు మార్చుకున్నాం. తెలంగాణకు అనుగుణంగా మార్చుకున్నాం. ఎనిమిది శతాబ్దాల ఇస్లామిక్ పాలన చిహ్నాలను, పేర్లను, చారిత్రక కట్టడాలను మార్చడం ద్వారా భారతదేశ ప్రాచీన సాంస్కృతిక గుర్తింపును పునరుద్ధరించడానికి ప్రయత్నిస్తున్న తీరు స్వాగతించాల్సిందే. కుహనా లౌకిక వాదులు చరిత్రకు వక్రభాష్యాలు చెబుతున్నారు. చరిత్రను మసకబార్చే ప్రయత్నాలు సాగాయి. వలసవాద పాలకులను ఘనంగా కీర్తిస్తూ సాగరు. చరిత్ర అంతా వారిచుట్టే సాగేలా చేశారు. మొఘల్స్, బ్రిటిషర్లు తప్ప మన చరిత్ర అంటూ లేకుండా చేసారు. ఇదంతా ఓ పథకం ప్రకారం సాగింది. ఇలాంటి వారి చరిత్రను మార్చాలి. దేశ సంస్కృతిని దెబ్బతీసిన దుర్మార్గుల చరిత్రలను ముందు మార్చాలి. భారతదేశ అసలు చరిత్రను ఆవిష్కరించుకోవాలి. ఇకపోతే 2016లో ప్రధానమంత్రి అధికారిక నివాసం పేరును 'లోక్ కళ్యాణ్ మార్గ్'గా మార్చారు. అదేవిధంగా, రాజ్‌పథ్ పేరును 'కర్తవ్య పథ్'గా మార్చారు. తాజాగా రాష్ట్ర గవర్నర్ల అధికారిక నివాసాలైన రాజ్ భవన్‌ల పేరును 'లోక్ భవన్'గా మార్చారు. అన్ని రాష్ట్రాల్లో పేర్లు మారి పోయాయి. ఇప్పుడు ప్రధాని కార్యాలయానికి 'సేవాతీర్థ్' అని నామకరణం చేశారు. నగరాలు,వీధుల పేర్లు మార్చడంతో పాటు పాఠ్యపుస్తకాలలో చరిత్రను తిరగరాయాలి. శాస్త్రీయ అధ్యయనాల ఆధారంగా మన చిత్రకు ముందు ప్రాధాన్యం ఇవ్వాలి. మన చరిత్రను మకిలి చేసిన చరిత్ర పాఠ్యాలను తొలగించాలి. రాజ్‌భవన్ అంటే.. గవర్నర్ నివాసం అనుకుంటున్నారు కానీ, దాని వెనుక వలసవాద బానిసత్వం వుందని ఇప్పటి తరానికి అసలే తెలియదు. ఈ అర్థం ప్రజాస్వామ్యంలో ఎవరూ పాటించరు. కానీ, గవర్నర్‌లు గీత దాటి పోతున్నారు. రాజ్యాంగాన్ని ధిక్కరిస్తున్నారు. రాజకీయాలు చేస్తున్నారు. గవర్నర్ పేరు మీద ప్రభుత్వం నడిచినా, ఆయనకు ఎలాంటి అధికారాలు వుండవని రాజ్యాంగం స్పష్టం చేస్తున్నది. కానీ గవర్నర్ల వ్యవస్థనే తొలగిస్తే అందరూ హర్షిస్తారు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు కంటిలో నలుసుగా, కేంద్రానికి తాబేదార్లుగా మారుతున్నారు. కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో గవర్నర్లు వ్యవహరించే తీరే దీనికి తాజా ఉదాహరణ. వీరి రాజకీయాలన్నీ రాజ్‌భవన్ వేదికగానే నడుస్తున్నాయి. గవర్నర్ల వ్యవస్థను మారిస్తే మంచిది. దేశ రాజ్యాంగం, సమాఖ్య వ్యవస్థను, సుప్రీంకోర్టు, ఎన్నికల సంఘంతో సహా అన్ని రాజ్యాంగ వ్యవస్థలను మరింతగా బలోపేతం చేయాల్సి ఉంది.

ఒకేదేశం ఒకే ప్రజ, ఒకే చట్టంతోనే ఇది సాధ్యం అవుతుంది. రాజ్‌భవన్ అయినా, లోక్‌భవన్ అయినా గవర్నర్ల పాత్రలో మార్పేమీ వుండదు. సేవాతీర్థం, లోక్ కళ్యాణ్ మార్గ్, కర్తవ్యపథ్, లోక్‌భవన్ వంటి పేర్లు నేటివిటీకి తగినట్లుగా ఉన్నా..ప్రజల జీవితాల్లో పెద్దగా మార్పు గోచరించదు. రైతుకి మద్దతు ధరలు కల్పించడం కార్మికుడికి భరోసా ఇవ్వడం యువతకు ఉద్యోగం వంటివన్నీ ప్రధాన సమస్యలుగా గుర్తించి అందుకు అనగుణంగా తీసుకునే చర్యలు మాత్రం ప్రభావితం చూపుతాయి. ముందుగా మన భారత చరిత్రను ప్రముఖంగా ప్రజలకు తెలియచేయాలి. వలసవాద ప్రచారాలను తిప్పికొట్టాలి. మన దేశీయ విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలి. విదేశీ విద్యా ప్రభావాన్ని తగ్గించాలి. మన సంస్కృతానికి ప్రాధాన్యం ఇవ్వాలి.

దేశంలో ప్రతి ఒక్కరూ తలెత్తుకుని తిరిగేలా చేయగలగాలి. కులమతాలు, ప్రాంతీయ భేదాలు, మతభేదాలు లేని సమగ్ర భారత్ నిర్మాణం కోసం కృషి జరగాలి. మతప్రాతిపదికన దేశాన్ని విభజించిన తరవాత కూడా ఇంకా మైనార్టీలు అంటూ దువ్వే ప్రయత్నాలు సరికాదు. హిందువులను అణచివేసిన దురగాతాల నుంచి బయట పడాలి. ప్రజలంతా సమానమన్న భావనను వ్యాప్తి చేయాలి. అందుకు అవసరమైన పాలనా సంస్కరణలు రావాలి. అప్పుడు ఎన్నిపేర్లు మార్చినా అభ్యంతరం ఉండదు. అయితే వలసవాదానికి ప్రతీకగా ఉన్న అనేక పేర్లను మార్చాల్సిందే. ఇందులో అభ్యంతరం కూడా ఉండరాదు. అది ప్రజలకు తక్షణ ఉపయోగమా కాదా అన్న దే ముఖ్యం. అందుకే చరిత్రతో సహా భారత్ ఆవిష్కరణ జరగాలి.

# చంద్రబాబు తదితరులకు భారీ ఊరట

## ఫైబర్ నెట్ కేసు కొట్టివేసిన ఎసిబి కోర్టు



**అమరావతి,డిసెంబర్13:** వైసీపీ అధికారంలో ఉండగా ఫైబర్‌నెట్ కార్పొరేషన్‌లో అవినీతి జరిగిందంటూ అప్పటి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడుపై నమోదు చేసిన సీఐడీ కేసును విజయవాడ ఏసీబీ కోర్టు కొట్టివేసింది. ఈ కేసులో ఆయనతోపాటు మిగిలిన వారందరికి క్లీన్‌చిట్ ఇచ్చింది. 2014-19 నడుమ ఫైబర్‌నెట్ కార్పొరేషన్‌లో నిబంధనలను ఉల్లంఘించి వివిధ సాఫ్ట్‌వేర్ కంపెనీలకు టెండర్లను కట్టబెట్టారని, దానివల్ల కార్పొరేషన్‌కు రూ.114 కోట్ల వరకు ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లిందని అప్పటి ఎండీ మధుసూదన్‌రెడ్డి ఫిర్యాదుతో సీఐడీ కేసు నమోదు చేసింది. నాటి ఫైబనెట్ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి హరికృష్ణ, ఎండీ కె.సాంబశివరావు, టెర్రాసాఫ్ట్ డైరెక్టర్ తుమ్మల గోపాలకృష్ణ, చంద్రబాబు (ఏ-25), ముంబై, ఢిల్లీకి చెందిన సాఫ్ట్‌వేర్ కంపెనీలు, వాటి ఉన్నతాధికారులను నిందితుల జాబితాలో చేర్చారు. మొత్తం 99 మందిని సాక్షులుగా పేర్కొన్నారు. కేసులో దర్యాప్తు పూర్తయినట్లు కొద్దిరోజుల క్రితం సీఐడీ అధికారులు విజయవాడ ఏసీబీ కోర్టుకు నివేదిక ఇచ్చారు. అయితే ఖజానాకు ఎలాంటి నష్టమూ వాటిల్లలేదని.. కేసును ఉపసంహరించుకుంటున్నట్లు అప్పటి ఎండీ మధుసూదన్‌రెడ్డి గత నెల 24న కోర్టులో అఫిడవిట్ దాఖలుచేశారు. ఇందుకు అభ్యంతరం లేదని ప్రస్తుత ఎండీ గీతాంజలి శర్మ కూడా అఫిడవిట్ ఇచ్చారు. కోర్టు తీర్పు వెలువడుతుందనే సమయానికి ఆ కార్పొరేషన్ మాజీ చైర్మన్, వైసీపీ నేత గౌతంరెడ్డి రంగప్రవేశం చేశారు. తీర్పు ఇచ్చే ముందు తన వాదనలను వినాలని ప్రొటెస్ట్ పిటిషన్ దాఖలు చేశారు. దీనికి విచారణార్హత లేదంటూ న్యాయాధికారి పి.భాస్కరరావు పిటిషన్‌ను గురువారం కొట్టివేశారు. ఆ క్రమంలోనే ÷బైర్ నెట్ కేసును కూడా కొట్టివేస్తూ తీర్పు వెలువరించారు. రాజకీయ కుట్రతోనే.. ఫైబనెట్ కేసులో చంద్రబాబుపై దర్యాప్తు చేపట్టిన సీఐడి అభియోగాలను నిరూపించలేక పోయింది. అక్రమాలు జరిగలేదని స్పష్టం చేసింది. ఆయనపై అవినీతి ముద్ర వేసి గత ఎన్నికల్లో లబ్ది పొందాలన్న రాజకీయ కుట్రతోనే ఈ కేసు పెట్టారని తేలిపోయింది. దీంతో సాక్ష్యాధారాలు లేక కేసును కొట్టివేసింది.

# ఎపికి పెట్టుబడులపై వైసిపి ఫేక్ ప్రచారం

## ఎపి టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



**విశాఖపట్నం,డిసెంబరు13:** ఏపీకి వచ్చే పెట్టుబడులపై వైసీపీ నాయకులు ఫేక్ ప్రచారం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం పెట్టుబడుల విషయంలో ప్రో యాక్టివ్‌గా ఉందని వ్యాఖ్యానించారు. ఏపీ స్వర్ణాంధ్ర వైపు పయనిస్తోందని పేర్కొన్నారు. శనివారం విశాఖపట్నంలో పల్లా శ్రీనివాసరావు పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు పల్లా శ్రీనివాసరావు. ఎకనామిక్ రీజన్ డెవలప్‌మెంట్ సమావేశంలో 2032 టార్గెటెను పెట్టుకున్నామని వివరించారు. 38 వేల స్క్వేర్ కిలోమీటర్లు అభివృద్ధి చేయాలని తాము అనుకుంటున్నామని తెలిపారు. కేంద్ర సహకారంతో తాము ముందుకు వెళ్తున్నామని చెప్పుకొచ్చారు పల్లా శ్రీనివాసరావు. స్టీల్ ప్లాంట్‌పై పల్లా శ్రీనివాసరావు కీలక వ్యాఖ్యలు చేశారు. స్టీల్ ప్లాంట్‌లో జరుగుతున్న ఘటనలపై విచారణ జరుగుతోందని తెలిపారు. కొంతమంది వారి మనుగడ కోసం ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారేమోనని అనుమానంగా ఉందని చెప్పుకొచ్చారు. ఈ ఘటనలపై విచారణ చేయాలని కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంబంధిత అధికారులను కోరారని అన్నారు. కార్మికుల పక్షానా యాజమాన్యం బాధ్యతగా ఉండి స్టీల్ ప్లాంట్‌ని ముందుకు తీసుకువెళ్లాలని పల్లా శ్రీనివాసరావు కోరారు.

# ఓడిన అభ్యర్థుల ఆందోళన



## లక్షలు ఖర్చు చేసినా ఓట్లేయలేదని నిలదీత

**నల్లగొండ,డిసెంబర్13:** తెలంగాణలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. రెండోవిడత ఆదివారం జరుగబోతున్నాయి. తొలివిడతో ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్తులు ఇప్పుడు లబోదిబోమంటున్నారు. ఈ ఎన్నికల కోసం బరిలోకి దిగిన అభ్యర్థులు ఎంతో ఖర్చు పెట్టారు. తమను గెలిపించాలని ఇంటింటికీ తిరిగి ఓటర్లను కోరారు. అంతేకాకుండా ఓటర్లను తమ వైపుకు తిప్పుకునేందుకు భారీగా డబ్బులు ఖర్చుపెట్టారు. అయితే ఈనెల 11న మొదటి విడత ఎన్నికలు జరుగగా.. అదే రోజు ఫలితాలు వచ్చేశాయి. ఎన్నికల్లో గెలుస్తామనే ఆశతో.. పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు పెట్టినప్పటికీ కొందరు అభ్యర్థులు మాత్రం ఎన్నికల్లో ఓటమిని చవిచూశారు. దీంతో ఓటమిపాలైన అభ్యర్థులు కన్నీరు పెట్టుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది. చివరకు ఎన్నికల్లో ఖర్చు పెట్టిన డబ్బులను తమకు తిరిగి ఇచ్చేయాలంటూ ప్రాధేయపడుతున్నారు. నల్లగొండ జిల్లాలో ఓ సర్పంచ్ అభ్యర్థి ఎన్నికల్లో ఓడిపోయాడు. దేవుడి ఫోటోతో ఇంటింటికీ తిరుగుతూ తన డబ్బులు ఇవ్వాలని కోరుతున్నాడు. జిల్లాలోని నార్కట్ పల్లి మండలం ఔరవాణి గ్రామంలో ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థి ఇంటింటికీ తిరుగుతూ.. ఎన్నికల్లో ఓడిపోయానని ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని గ్రామస్తులను కోరుతున్నాడు. అయితే ప్రజలు మాత్రం అతడికే ఓటు వేసినట్లు చెబుతున్నారు. దీంతో ఓట్లు వేశామని చెబుతున్న ఓటర్లను దేవుడిపై ప్రమాణం చేయించుకుంటున్నాడు సదరు సర్పంచ్ అభ్యర్థి. అందరూ తనకే ఓట్లు వేస్తే ఎలా ఓడిపోయానంటూ ఓటర్లను నిలదీస్తూ కన్నీరు పెట్టుకుంటున్నాడు. ఈ ఎన్నికల కోసం రూ. 10 లక్షలకు పైగా ఖర్చు చేశానని బాధితుడు వాపోతున్నాడు. మరికొన్ని గ్రామాల్లో కూడా ఓడిపోయిన అభ్యర్థులు ఇలానే తమ డబ్బులు తమకు ఇవ్వాలని ఓటర్లను కోరుతున్నట్లు తెలుస్తోంది. డబ్బులు ఇవ్వకపోతే చచ్చిపోతామంటూ ఓడిపోయిన అభ్యర్థులు బెదిరిస్తున్నట్లు సమాచారం. ఇలా మెదక్, వరంగల్ జిల్లాల్లో కూడా కొందరు అభ్యర్థులు రోడ్డున పడ్డారు. డబ్బులు తీసుకుని తమకు ఓటేయలేదని వాపోతున్నారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడత పూర్తయ్యింది. రెండో విడతలో ప్రచారం పూర్తి కావడంతో నేడు ఓటింగ్ ప్రారంభం కానుంది. ఇదిలా ఉండగా రెండు, మూడో విడతల్లో కొన్ని పంచాయతీలు ఏకగ్రీవాలయ్యాయి. పోటీ ఉన్న చోట సర్పంచ్, వార్డు అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అంతులేని హామీలతో పాటు, సాయంత్రం మందు, విందులతో పాటు, మహిళలకు చీర, సారెలను అందజేస్తున్నారు. అంతేకాక ఓటుకు, రూ.2 వేలు ఇస్తామని హామీ ఇస్తుండటంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. ఇప్పటికే వరి కోతలు పూర్తికావటంతో అందరూ ఎన్నికలపై దృష్టి పెట్టారు. గ్రామాల్లో ఎన్నికల సంబురాలు కనిపిస్తున్నాయి. మరో పక్క పోటీలో ఉన్న గ్రామాల్లో కొందరు యువత విజయంపై బెట్టింగ్‌లు వేస్తున్నారు. ఏకగ్రీవం అయిన పంచాయతీల్లో ఎన్నికల వాతావరణం కనిపించటం లేదు. దీంతో ఆయా గ్రామాల్లోని ఓటర్లలో నిరుత్సాహం కనిపిస్తోంది. మందు, విందు, డబ్బులు అందలేదని ఓటర్లలో ఆనందం కానరావడం లేదు. ఓడిన వారు ఏడిస్తే, గెలిచిన వారు ఇంటికి వచ్చి ఏడ్చిన మాదిరి తమ పరిస్థితి ఉందని ఏకగ్రీవాల్లో సర్పంచ్లుగా ఎన్నికైన అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ట్రంప్ దూకుడుపై చట్టసభల్లో ఆందోళన



**వాషింగ్టన్,డిసెంబర్13:** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దూకుడుకు బ్రేక్ వేసేందుకు చట్టసభ ప్రతినిధులు ప్రయత్నిస్తున్నారు. ఇండియాపై అదనంగా 50 సుంకాలను విధిస్తూ ఇటీవల ట్రంప్ ఆదేశాలను జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ ఎత్తుగడను హౌజ్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌కు చెందిన ముగ్గురు ప్రతినిధులు వ్యతిరేకించారు. ట్రంప్ నిర్ణయానికి వ్యతిరేకంగా వాళ్లు తీర్మానం చేశారు. ఇండియాపై అదనపు సుంకాన్ని విధించడం అక్రమం అని పేర్కొన్నారు. అమెరికా వర్కర్లు, వినియోగదారులు, ద్వైపాక్షిక సంబంధాలకు ఇది హానికరమైందని ఆ ముగ్గురు చట్టసభ ప్రతినిధులు ఆరోపించారు. డిబోరా రాస్, మార్క్ వీసే, రాజా కృష్ణమూర్తి ఈ తీర్మానం చేశారు. అధ్యక్షుడు ట్రంప్ తన అత్యవసర అధికారాలను వినియోగించి భారత్‌తో పాటు బ్రెజిల్ దేశాలపై విధించిన అదనపు సుంకాలను ఎత్తవేయాలని చట్టసభ ప్రతినిధులు తమ తీర్మానంలో కోరారు. భారత్‌పై అదనంగా 25 శాతం సుంకాన్ని విధించారని, దాన్ని ఎత్తివేయాలని కోరుతూ చట్టసభప్రతినిధులు తమ తీర్మానంలో డిమాండ్ చేశారు.సాంస్కృతికపరంగా, ఆర్థికంగా, వ్యూహాత్మకంగా భారత ముఖ్యమైన భాగస్వామి అని, అక్రమంగా టారీఫ్‌లు విధించడం అంటే నార్త్ టెక్సాస్ ప్రజలపై భారం మోపడమే అని కాంగ్రెస్ నేత మార్క్ వీసే అన్నారు.

# ప్రపంచకప్ టికెట్ పోస్టర్‌పై పీసీబీ అసంతృప్తి.. పాక్ కెప్టెన్ ఫొటోకోసం డిమాండ్




వచ్చే ఏడాది భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న టీ20 ప్రపంచకప్ టికెట్ల అమ్మకాలు ప్రారంభమయ్యాయి. డిసెంబర్ 11 సాయంత్రం 6:45 నుంచి 'బుక్‌మైషో'లో టికెట్లు అందుబాటులోకి వచ్చాయి. అయితే.. ఐసీసీ విడుదల చేసిన టికెట్ పోస్టర్‌పై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ( అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. మెగా టోర్నీ టికెట్ల పోస్టర్ మీద తమ జట్టు కెప్టెన్ సల్మాన్ అఘా ఫొటో లేకపోవడంపై పీసీబీ మండిపడుతోంది.పురుషుల పొట్టి ప్రపంచకప్ టికెట్లను డిసెంబర్ 11న విడుదల చేసింది ఐసీసీ. టికెట్ పోస్టర్‌పై ప్రధాన జట్ల కెప్టెన్ల ఫొటోలను మాత్రమే ముద్రించారు. భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, మిచెల్ మార్ష్ (ఆస్ట్రేలియా), హ్యారీ బ్రూక్(ఇంగ్లండ్), దసున్ శనక(శ్రీలంక), ఎడెన్ మర్క్‌రమ్(దక్షిణాఫ్రికా) ఫొటోలు మాత్రమే ఉన్నాయి. దాంతో.. తమది కూడా పెద్ద జట్టేనని, తమ కెప్టెన్ సల్మాన్ అఘా ఫొటో లేకపోవడం అవమానకరమని పాక్ క్రికెట్ బోర్డు అంటోంది. ఇటీవల ఆసియా కప్ ప్రచారంలోనూ తమ కెప్టెన్ ఫొటోను ఉపయోగించలేదని, ఇప్పుడు టీ20 ప్రపంచకప్‌లోనూ తమ జట్టును ఐసీసీ విస్మరించిందని పీసీబీ వాపోతోంది.'ఈమధ్యే ముగిసిన ఆసియా కప్‌లోనూ మాకు ఇలాంటి పరిస్థితే ఎదురైంది. అప్పుడు అధికారిక ప్రసార సాధనాల్లో పాక్ కెప్టెన్ ఫొటో లేదు. ఆసియా క్రికెట్ కౌన్సిల్‌ను ఇదేంటి? అని ప్రశ్నించగా.. టోర్నీ ప్రచార వీడియోలో మా సారథి సల్మాన్ అఘా ఫొటోను పెట్టారు. ఇప్పుడు టీ20 ప్రపంచకప్ టికెట్ పోస్టర్ మీద కూడా మా జట్టు కెప్టెన్ ఫొటో లేదు. ఈ విషయాన్ని ఐసీసీతోనే తేల్చుకుంటాం. మా కెప్టెన్ ఫొటో పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం' అని పీసీబీ వర్గాలు తెలిపాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరి 7న భారత్, శ్రీలంక వేదికగా ప్రపంచకప్ షురూ కానుంది. పాక్ జట్టు మ్యాచ్‌లన్నీ కొలంబోలో జరుగనున్న విషయం తెలిసిందే.

# భారత్ ఓటమి తర్వాత హార్దిక్ పాండ్యా కోచ్ గౌతమ్ గంభీర్‌ల మధ్య తీవ్ర వాగ్వాదం




సౌతాఫ్రికాతో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో భారత్ ఓడిపోవడంతో ఈ సిరీస్ ఇప్పుడు హోరాహోరీగా మారింది. అయితే ఈ ఓటమి మరో వివాదానికి కూడా తెర తీసింది: అది కోచ్ గౌతమ్ గంభీర్, వైస్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా మధ్య జరిగిన డ్రెస్సింగ్ రూమ్ ఎక్స్చేంజ్. మ్యాచ్ ఓటమి తర్వాత భారత డ్రెస్సింగ్ రూమ్ లోపలి నుంచి తీసిన ఒక వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోలో కోచ్ గంభీర్, స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాతో తీవ్రంగా మాట్లాడుతున్నట్లుగా కనిపించింది.ఈ వైరల్ అవుతున్న వీడియోలో ఆడియో స్పష్టంగా లేదు, కాబట్టి వారిద్దరి మధ్య సంభాషణ ఏమిటో చెప్పడం కష్టం. అయితే వారిద్దరి బాడీ లాంగ్వేజ్ మాత్రం చాలా తీవ్రంగా, ఉద్రిక్తంగా ఉంది. ఈ దృశ్యాలే ఆన్‌లైన్‌లో ఏం జరిగింది? అనే పూర్తిస్థాయి విశ్లేషణకు, ఊహాగానాలకు దారి తీశాయి.ఈ మ్యాచ్‌లో భారత్ బ్యాటింగ్ అనుకున్నంత వేగంగా సాగలేదు. 215 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో జట్టు వేగంగా పరుగులు చేయాలని ఆశించిన సమయంలో హార్దిక్ పాండ్యా 23 బంతుల్లో కేవలం 20 పరుగులు మాత్రమే చేశాడు. అతను ఆశించిన వేగాన్ని అందుకోలేక చాలా కాలం పాటు రెండో గేర్ లోనే ఇన్నింగ్స్‌ను కొనసాగించాడు. ఇది కటక్‌లో జరిగిన మొదటి టీ20కి పూర్తి విరుద్ధంగా ఉంది. అక్కడ పాండ్యా 28 బంతుల్లో అజేయంగా 59 పరుగులు చేసి, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును గెలుచుకున్నాడు. ఒకే ఆటగాడి నుంచి రెండు మ్యాచ్‌లలో రెండు విభిన్న ప్రదర్శనలు రావడంతో, భారత బ్యాటింగ్‌పై విమర్శలు వచ్చాయి.ఓటమి తర్వాత కోచ్ గౌతమ్ గంభీర్‌పై దృష్టి పడటానికి కేవలం ఫలితం మాత్రమే కారణం కాదు. జట్టుకు ఒక స్థిరమైన ప్రణాళిక ఉందా అనే కోణంలో కోచింగ్‌ను విమర్శిస్తున్నారు. టీ20 మ్యాచ్‌లలో భారత్ పడిపోయినప్పుడు ఈ కింది ప్రశ్నలు తలెత్తుతాయి.జట్టు ఇప్పటికీ శుభ్‌మన్ గిల్‌ను ఈ ఫార్మాట్‌లో ఎందుకు సమర్థిస్తోంది?భారీ ఛేజ్‌లో కలకమైన నంబర్ 3 స్థానంలో అక్షర్ పటేల్ ఎందుకు బ్యాటింగ్ చేశాడు?మరో రెండు నెలల్లో %ు%20 ప్రపంచ కప్ రాబోతుండగా, జట్టు సరైన దిశలో వెళుతోందా?మిడిల్ ఆర్డర్ ఆటగాళ్లను వారి సహజ శైలికి సరిపోని పని చేయమని అడుగుతున్నారా?ఒక పెద్ద ఓటమి, ఆ వెంటనే డ్రెస్సింగ్ రూమ్‌లో ఇంత తీవ్రమైన వాగ్వాదం కనిపించడం %-% ఈ ప్రశ్నలన్నిటినీ మరింత పెద్దవిగా చూపించడానికి కారణమైంది.సౌతాఫ్రికా సిరీస్ 1-1తో సమం కావడంతో భారత్ త్వరగా తమ ఆటను మెరుగుపరుచుకుని, ధర్మశాలలో జరిగే తదుపరి మ్యాచ్‌లో పుంజుకోవాలని చూస్తోంది. గౌతమ్ గంభీర్ నేతృత్వంలోని భారత జట్టు మేనేజ్‌మెంట్, టీ20 ప్రపంచ కప్ 2026 కోసం తమ ట్రాక్‌లో ఉంచడానికి జట్టులోని లోపాలను త్వరగా సరిదిద్దుకోవాలని భావిస్తోంది.

# వైభవ్ సూర్యవంశీ దెబ్బకు 21ఏళ్ల రికార్డ్ బ్రేక్ - 171 పరుగులతో ఊచకోత




దుబాయ్ వేదికగా అండర్- 19 ఆసియా కప్ 2025 ప్రారంభమైంది. టోర్నీ ప్రారంభ మ్యాచ్?లో భారత్- యూఏఈ తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో భారత్ తొలుత బ్యాటింగ్ చేసింది. టీమ్ఇండియా చిచ్చర పిడుగు వైభవ్ సూర్యవంశీ ఆకాశమే హద్దుగా రెచ్చిపోయాడు. 95 బంతుల్లోనే 171 పరుగులు నమోదు చేశాడు. దీంతో భారత్ అరుదైన రికార్డ్ సృష్టించింది.21ఏళ్ల రికార్డ్ బ్రేక్ఈ మ్యాచ్?లో టాస్ గెలిచిన యూఏఈ, భారత్?ను మొదట బ్యాటింగ్?కు ఆహ్వానించింది. సూర్యవంశీతోపాటు అరోన్ జార్జ్ (69 పరుగులు), వివాన్ మల్హోత్ర (69 పరుగులు) హాఫ్ సెంచరీలతో రాణించారు. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 433 భారీ స్కోర్ సాధించింది. అండర్ 19 విభాగంలో టీమ్ఇండియాకు ఇదే అత్యధిక స్కోర్ కావడం విశేషం. ఈ క్రమంలో యువ భారత్ 21ఏళ్ల రికార్డ్‌ను బద్దలుకొట్టింది. ఈ మ్యాచ్?కు ముందు 2004లో టీమ్ఇండియా చేసిన 425 పరుగులు టాప్?లో ఉండేది.వైభవ్ అదుర్స్ఈ ఏడాది వైభవ్ సూర్యవంశీ అత్యుత్తమ ఫామ్?లో దూసుకుపోతున్నాడు. మ్యాచ్ ఏదైనా, ఫార్మాట్ ఏదైనా, ప్రత్యర్థి ఎవరైనా వైభవ్ మాత్రం అస్సలు తగ్గేదేలే అన్నట్లు ఆడుతున్నాడు. సెంచరీ బాదడమే తన పని అన్నట్లు బంతిని కసితీరా బాదేస్తున్నాడు. ఇటీవల సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో సెంతరీతో సత్తాచాటిన అతడు, తాజా మ్యాచ్?లోనూ శతకంతో మెరి శాడు. ఆకాశమే హద్దుగా చెలరేగిన వైభవ్ 55 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఓవరాల్‌గా 95 బంతుల్లో 171 పరుగులు చేసి పెవిలి యన్‌కు చేరాడు. ఈ ఇన్నింగ్స్‌లో ఏకంగా 14 సిక్స్‌లు, 9 ఫోర్లు బాదడం విశేషం. రెండో వికెట్‌కు అరోన్ జార్జితో కలిసి వైభవ్ 146 బంతుల్లో 212 పరుగులు జోడించాడు.టీమ్ఇండియా ఇన్నింగ్స్?లో చివర్లో వేదాంత్ త్రివేది (38 పరుగులుబీ 34 బంతుల్లో, 3%ఇ%4) ఆకట్టుకున్నాడు. అభిజ్ఞాన్ కుందు (32 పరుగులుబీ 17 బంతుల్లో, 3%ఇ4, 1ఇ% 6), కాన్సిక్ చౌహాన్ (28 పరుగులుబీ 12 బంతుల్లో, 1%ఇ4, 3ఇ%6) మెరుపులు మెరిపించారు. యూఏఈ జట్టు బౌలర్లలో ఉద్దిశ్ సురి, యుగ్ శర్మ చెరో 2, షలోమ్ డిసౌజ, యాయిన్ రాయ్ తలో 1 వికెట్ తీసుకున్నారు.కాగా, ఈ మ్యాచ్?లో భారత్ 234 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. ఛేదనలో యూఏఈ ఓవర్లన్నీ ఆడి 7 వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసింది. చివర్లో ఉద్దిశ్ సూరి (78లి) రాణించాడు. పృథ్వీ మధు (50) హాఫ్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. టీమ్ఇండియా బౌలర్లలో దీప్?వశ్ 2, కిషన్ కుమార్, హెనిల్ పటేల్, ఖిలాన్ పటేల్, విహాన్ మల్హోత్ర తలో 1 వికెట్ దక్కించుకున్నారు.

# ఇందులో ఒక్కసారి పెట్టుబడి పెడితే జీవితాంతం ప్రతి నెల రూ.12 వేల పెన్షన్



ప్రతి ఒక్కరూ తమ సంపాదన నుండి కొంత మొత్తాన్ని ఆదా చేసి, తమ డబ్బు సురక్షితంగా ఉండే, మంచి రాబడిని పొందే ప్రదేశంలో పెట్టుబడి పెట్టాలని ప్లాన్ చేసుకుంటారు. తద్వారా వారు పదవీ విరమణ తర్వాత జీవితంలో డబ్బు కొరతను ఎదుర్కోవాల్సిన అవసరం లేదు. ఈ విషయంలో పోస్టాఫీస్ నిర్వహించే చిన్న పొదుపు పథకాలు ప్రజాదరణ పొందినప్పటికీ దేశంలోని అతిపెద్ద బీమా సంస్థ ఎల్ఐసీ పథకాలకు కూడా డిమాండ్ ఉంది. ఎల్ఐసీకి చెందిన సరళ్ పెన్షన్ ప్లాన్ గురించి మీకు తెలుసా? ఈ స్కీమ్ గురించి మంచి ప్రయోజనాలు ఉన్నాయి. దీనిలో మీరు ఒక్కసారి మాత్రమే పెట్టుబడి పెట్టడం ద్వారా జీవితకాల పెన్షన్ పొందవచ్చు. ఈ పెన్షన్ ప్లాన్ ఒక విధంగా పదవీ విరమణ తర్వాత ఆర్థిక ప్రణాళికకు ఉత్తమంగా సరిపోతుంది.భార్యాభర్తలు కలిసి ఈ పథకాన్ని తీసుకోవచ్చు:ఒకసారి మీరు పెట్టుబడి పెడితే మీకు వృద్ధాప్యంలో ఎటువంటి ఆర్థిక చింతలు ఉండవు. అలాగే మీ జీవితాంతం పెన్షన్ పొందుతారు. ఈ విషయంలో %ూ×జ% సరళ్ పెన్షన్ పథకం సరైన ఎంపిక. ఈ పథకాన్ని తీసుకోవడానికి వయోపరిమితి 40 సంవత్సరాల నుండి 80 సంవత్సరాల వరకు నిర్ణయించారు. మీరు ఈ పాలసీని ఒంటరిగా లేదా భార్యాభర్తలుగా కలిసి తీసుకోవచ్చు. పదవీ విరమణ గురించి ఆందోళన చెందుతున్న వారికి, ఇది హామీ ఇచ్చిన పెన్షన్ పథకం. వృద్ధాప్య సమయంలో ఆర్థికంగా భరోసా ఇచ్చే ప్లాన్.ప్రారంభం నుండి చివరి వరకు ఒకే పెన్షన్:ఈ పథకానికి ఒకేసారి పెట్టుబడి అవసరం. తర్వాత మీరు జీవితాంతం క్రమం తప్పకుండా చెల్లింపులు పొందవచ్చు. ఈ పాలసీ ప్రత్యేకంగా పదవీ విరమణ చేసిన వారి కోసం రూపొందించారు. ఎవరైనా ఇటీవల పదవీ విరమణ చేసి, వారి %ూఖీ% నిధులలో కొంత భాగాన్ని, పదవీ విరమణ సమయంలో పొందిన గ్రాట్యుటీని పెట్టుబడి పెట్టారని అనుకుందాం. వారు ఆ మొత్తంపై పెన్షన్ పొందడం ప్రారంభిస్తారు. వారు పొందే పెన్షన్ మొత్తం వారి జీవితాంతం చెల్లించబడుతూనే ఉంటుంది.సరళ్ పెన్షన్ పథకం పాలసీదారులకు పాలసీని ప్రారంభించిన తేదీ నుండి ఆరు నెలల తర్వాత ఎప్పుడైనా అప్పగించే అవకాశాన్ని కూడా అందిస్తుంది. ఇది మరణ ప్రయోజనాన్ని కూడా అందిస్తుంది. అంటే పాలసీదారు మరణిస్తే పెట్టుబడి మొత్తాన్ని వారి నామినీకి తిరిగి ఇస్తారు.సరళ్ పెన్షన్ పథకం కింద మీరు సంవత్సరానికి కనీసం రూ. 12,000 వార్షిక చెల్లింపును పొందవచ్చు. ఈ పథకానికి గరిష్ట పెట్టుబడి పరిమితి లేదు. అంటే మీరు మీకు కావలసినంత పెట్టుబడి పెట్టవచ్చు. మీరు పెట్టె పెట్టుబడిని బట్టి పెన్షన్ పొందవచ్చు. ఈ పథకం కింద, ఒకసారి ప్రీమియం చెల్లించిన తర్వాత పెన్షన్‌ను వార్షిక, అర్ధ-వార్షిక, త్రైమాసిక లేదా నెలవారీ ప్రాతిపదికన తీసుకోవచ్చు. ఇంకా, ఈ పాలసీని కొనుగోలు చేసిన తర్వాత మీకు రుణ సౌకర్యం కూడా లభిస్తుంది. సరళ్ పెన్షన్ పథకం కింద, పాలసీదారులు ఆరు నెలల తర్వాత కూడా రుణం తీసుకోవచ్చు.ఈ పథకం కింద ఒకేసారి పెట్టుబడి పెట్టడం ద్వారా యాన్యుటీని కొనుగోలు చేయవచ్చు. ఈ పథకంలోని పెన్షన్ ప్రయోజనాలను మనం పరిశీలిస్తే, %ూ×జ% కాలిక్యులేటర్ ప్రకారం, 42 ఏళ్ల వ్యక్తి రూ. 30 లక్షల యాన్యుటీని కొనుగోలు చేస్తే అతనికి ప్రతి నెలా రూ. 12,388 హామీ మొత్తం పెన్షన్‌గా లభిస్తుంది. ఇది అతని జీవితాంతం అందుతూనే ఉంటుంది. ఈ పథకాన్ని ఆన్‌లైన్‌లో కొనుగోలు చేయడానికి, మీరు అధికారిక వెబ్‌సైట్ ని సందర్శించవచ్చు.

# కేంద్ర ప్రభుత్వ కీలక నిర్ణయం ఆ రంగంలో 100 శాతం ఎఫ్డిఐకి అనుమతి





ఇన్సూరెన్స్ రంగంలో ఫారెన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ 100 శాతానికి పెంచే ప్రతిపాదిత బిల్లును కేంద్ర మంత్రివర్గం శుక్రవారం ఆమోదించిందని సమాచారం. డిసెంబర్ 19న ముగిసే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఉంది. లోక్‌సభ బులెటిన్ ప్రకారం.. బీమా చట్టాల (సవరణ) బిల్లు 2025 చర్చకు షెడ్యూల్ చేయబడిన 13 కీలక చట్టాలలో ఒకటి. బీమా వ్యాప్తిని విస్తరించడం, రంగాలవారీ అభివృద్ధిని వేగవంతం చేయడం బడ్జెట్‌లో ముందుగా ప్రకటించిన పెంపుదలకేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తాజా కేంద్ర బడ్జెట్‌లో ఈ మార్పును ఇప్పటికే సూచించారు, తదుపరి దశ ఆర్థిక రంగ సంస్కరణల్లో భాగంగా ఎఫ్‌డిఐ పరిమితిని 74 శాతం నుండి 100 శాతానికి పెంచాలని ఆమె ప్రతిపాదించారు. బీమా రంగానికి ఇప్పటివరకు రూ.82,000 కోట్ల విలువైన విదేశీ పెట్టుబడులు వచ్చాయి. ప్రతిపాదిత మార్పులు భారత మార్కెట్‌లోకి మరింత ప్రపంచ ఆటగాళ్లను, మూలధనాన్ని ఆకర్షించడంలో సహాయపడతాయని అధికారులు చెబుతున్నారు.1938 బీమా చట్టంలోని అనేక నిబంధనలకు ఆర్థిక మంత్రిత్వ శాఖ సవరణలను ప్రతిపాదించింది. వీటిలో పూర్తి విదేశీ యాజమాన్యం, తగ్గిన చెల్లింపు మూలధన అవసరాలు, మిశ్రమ లైసెన్స్‌లను ప్రవేశపెట్టడం ఉన్నాయి. విస్తృత శాసన సవరణలో భాగంగా, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ చట్టం 1956, ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం 1999లో కూడా సవరణలు చేయాలని ప్రణాళిక చేయబడింది.చట్టంలో ప్రతిపాదిత సవరణలు శాఖల విస్తరణ, నియామకం వంటి కార్యాచరణ నిర్ణయాలలో బీమా సంస్థ బోర్డుకు మరింత స్వయంప్రతిపత్తిని కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ సవరణలు పాలసీదారుల రక్షణలను బలోపేతం చేస్తాయని, ఆర్థిక భద్రతను పెంచుతాయని, ఆర్థిక వృద్ధి, ఉపాధిని బలోపేతం చేసే మరింత పోటీకి స్థలాన్ని సృష్టిస్తాయని ప్రభుత్వం విశ్వసిస్తోంది.

# పీఎం కిసాన్ డబ్బు రెట్టింపు అవుతుందా



ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజనకు సంబంధించిన ఒక ప్రధాన ప్రశ్న రైతులలో విస్తృతంగా చర్చ కొనసాగుతోంది. ఈ పథకం వార్షిక మొత్తాన్ని రూ.6,000 నుండి రూ.12,000 కు పెంచాలని ప్రభుత్వం యోచిస్తోందా? డిసెంబర్ 2024లో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రైతులకు ఏటా రూ.12,000 ఇవ్వాలని సిఫార్సు చేసింది. డిసెంబర్ 12, 2025 న, రాజ్యసభ ఎంపీ సమిరుల్ ఇస్లాం ఈ అంశంపై ప్రభుత్వం నుండి ప్రతిస్పందనను కోరారు.ఈ ప్రశ్నపై వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి రామ్‌నాథ్ ఠాకూర్ ప్రభుత్వం అటువంటి ప్రతిపాదనను పరిగణనలోకి తీసుకోవడం లేదని స్పష్టంగా పేర్కొన్నారు. దీని అర్థం ప్రస్తుతం ప్రధానమంత్రి కిసాన్ మొత్తాన్ని రెట్టింపు చేసే ప్రణాళికలు లేవు. ఇది రైతుల మధ్య చర్చలకు ముగింపు పలికింది.కేవలం రూ.300లకే గ్యాస్ సిలిండర్.. ఆ ప్రభుత్వం సంచలన నిర్ణయం!రైతు గుర్తింపు కార్డు తప్పనిసరి కాదా?ఎంపీ సమీరుల్ ఇస్లాం మరో ముఖ్యమైన ప్రశ్న అడిగారు. ప్రధానమంత్రి కిసాన్ వాయిదాలను స్వీకరించడానికి కిసాన్ ఐడి నమోదు తప్పనిసరి కాదా? దీనికి ప్రతిస్పందనగా సహాయ మంత్రి రామ్‌నాథ్ ఠాకూర్ మాట్లాడుతూ, కొత్త రిజిస్ట్రేషన్లకు మాత్రమే కిసాన్ ఐడి అవసరమని, అది కూడా రైతు రిజిస్ట్రీని సిద్ధం చేసే పని ఇప్పటికే 14 రాష్ట్రాల్లో ప్రారంభమైందని అన్నారు. ఈ ప్రక్రియ ఇంకా ప్రారంభం కాని రాష్ట్రాల్లో కిసాన్ ఐడి లేకుండా కూడా రైతులు ఈ పథకం నుండి ప్రయోజనం పొందడానికి నమోదు చేసుకోవచ్చు. కిసాన్ ఐడి కోసం ఇంకా నమోదు చేసుకోని రాష్ట్రాల రైతుల డేటాను కూడా మంత్రి అందించారు.ఈ స్కీమ్‌ను కేంద్రం ఫిబ్రవరి 2019లో ప్రారంభించింది. సాగు భూమి ఉన్న రైతులకు వార్షికంగా రూ.6,000 ఆర్థిక సహాయం అందించడం దీని లక్ష్యం. ఈ మొత్తాన్ని %ఐదీ% ద్వారా నేరుగా రైతుల ఆధార్-లింక్డ్ బ్యాంక్ ఖాతాలకు రూ.2,000 చొప్పున మూడు విడతలుగా బదిలీ చేస్తారు. అం ప్రణాళికలు లేవు. ఇది రైతుల మధ్య చర్చలకు ముగింపు పలికింది.కేవలం ప్రణాళికలు లేవు. ఇది రైతుల మధ్య చర్చలకు ముగింపు పలికింది.కేవలం ప్రణాళికలు లేవు. ఇది రైతుల మధ్య చర్చలకు ముగింపు పలికింది.కేవలయితే, ఈ పథకం భూమి యజమానులైన రైతులకు మాత్రమే ప్రయోజనం చేకూరుస్తుంది. కొన్ని ఆర్థికంగా సమర్థులైన వర్గాలకు మినహాయింపు ఉంది.ఇప్పటివరకు 21 విడతలు విడుదల:ప్రభుత్వం డేటా ప్రకారంజజ ఈ పథకం ప్రారంభమైనప్పటి నుండి 21 విడతలుగా రూ.4.09 లక్షల కోట్లు రైతుల ఖాతాలకు బదిలీ చేసింది కేంద్రం. ఇది దేశంలోనే అతిపెద్ద ప్రత్యక్ష ప్రయోజన బదిలీ పథకాలలో ఒకటిగా నిలిచింది.లబ్ధిదారుల జాబితాను ఎలా తనిఖీ చేయాలి?రైతులు అధికారిక ని సందర్శించడం ద్వారా లబ్ధిదారుల జాబితాలో తమ పేర్లను సులభంగా తనిఖీ చేయవచ్చు. వెబ్‌సైట్‌లోని రైతు కార్నర్ విభాగంలో లబ్ధిదారుల జాబితా ఎంపికను ఎంచుకుని, రాష్ట్రం, జిల్లా, బ్లాక్, గ్రామాన్ని నమోదు చేయడం ద్వారా పూర్తి జాబితా తెలుస్తుంది.

# 75 ఏళ్ల వయసులో తగ్గని ఎనర్జీ



సూపర్ స్టార్ రజినీకాంత్ క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. సాధారణ బస్ కండక్టర్ నుంచి టాప్ హీరోగా తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకున్నారు. రజినీకాంత్.. అసలు పేరు శివాజీ రావు 1950 డిసెంబర్ 12న కర్ణాటకలో రామోజీ రావు, రమా భాయ్ దంపతుల నాల్గవ కుమారుడిగా జన్మించారు. బెంగళూరులో చదువుకున్న శివాజీ రావు చదువుపై దృష్టి పెట్టకుండా నటనపై దృష్టి పెట్టారు. చదువు పూర్తి చేసిన తర్వాత అక్కడే బస్ కండక్టర్‌గా పనిచేశారు, నాటకాల్లో కూడా నటించారు. 1975లో కన్నడ చిత్రం కథ సంగమలో ఆయన అరంగేట్రం చేశారు. అదే సంవత్సరం, కె బాలచందర్ దర్శకత్వం వహించిన అపూర్వ రాగంగల్ చిత్రంలో కూడా ఆయన ఒక చిన్న పాత్ర పోషించారు.తెలుగు, తమిళంలో అనేక హిట్ చిత్రాల్లో నటించిన రజినీ.. ఇప్పటివరకు వరుస సినిమాలతో మెప్పిస్తున్నారు. ఇప్పటివరకు దాదాపు 170కి పైగా సినిమాల్లో నటించారు. నివేదికల ప్రకారం రజినీ ఒక్కో సినిమాకు రూ.120 కోట్లకు పైగా వసూలు చేస్తున్నారు. ఆయన ఆస్తులు విలువ దాదాపు రూ.430 కోట్లు ఉంటుందని టాక్. దక్షిణ భారతదేశంలో అత్యధిక పారితోషికం తీసుకునే నటుడిగా దూసుకుపోతున్నారు రజినీ. గత సంవత్సరం విడుదలైన యాక్షన్ డ్రామా అయిన వెట్టయన్ కోసం రూ.125 కోట్లు తీసుకున్నట్లు సమాచారం. ఆయనకు చెన్నైలోని పోయెస్ గార్డెన్ లో ఒక విలాసవంతమైన ఇంటిని కలిగి ఉన్నాడు. ఆ ఇంటి విలువ రూ.35 కోట్లు.ఇదివరకే రూ.6 కోట్ల విలువైన రూల్స్ రాయిస్ ఘోస్ట్, రూ.16.5కోట్ల విలువైన రూల్స్ రాయిస్ ఫాంటమ్ వంటి లగ్జరీ కార్లను కలిగి ఉన్నారు. రజినీకాంత్ లగ్జరీ కార్ల కలెక్షన్‌లో ? 1.77 కోట్ల విలువైన 5, ? 2.55 కోట్ల విలువైన మెర్సిడెస్ బెంజ్ %+%-వ్యాగన్ ఉన్నాయి . ఆయనకు ? 3.10 కోట్ల విలువైన లంబోర్గిని ఉరుస్, రూ. 6 కోట్ల విలువైన బెంట్లీ లూమినస్ కూడా ఉన్నాయి. టయోటా ఇన్నోవా, హోండా సివిక్, ప్రీమియర్ పద్మిని,అంబాసిడర్ కూడా ఉన్నాయి . భారత ప్రభుత్వం రజనీకాంత్‌ను 2000 సంవత్సరంలో పద్మభూషణ్, 2016లో భారతదేశంలో మూడవ, రెండవ అత్యున్నత పౌర పురస్కారాలు అయిన పద్మవిభూషణ్‌తో సత్కరించింది. 2019లో ఆయనకు సినిమా రంగంలో అత్యున్నత భారతీయ పురస్కారమైన దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు, ప్రపంచ సినిమాకు ఆయన చేసిన కృషికి గాను ఐఎఫ్ఎఫ్ఐ సత్యజిత్ రే జీవిత సాఫల్య పురస్కారం కూడా లభించాయి.

# విక్టరీకి కేరాఫ్ యువ హీరోలకు స్ఫూర్తి



తెలుగు సినీ పరిశ్రమలో మల్టీస్టారర్ సినిమాలకు కొత్త ట్రెండ్‌ను పరిచయం చేసి, ఎలాంటి పాత్రనైనా అలవోకగా పోషించే నటుడు విక్టరీ వెంకటేష్. ఎప్పుడూ నవ్వుతూ, ప్రశాంతంగా కనిపించే వెంకీ మామ నాలుగు దశాబ్దాలు గా తెలుగు ప్రేక్షకులకు ఎంతో దగ్గరయ్యారు. ఆయన కెరీర్ కేవలం విజయాలకే పరిమితం కాలేదు, ఆయన వ్యక్తిత్వం, నిరాడంబరత, నటనలో వైవిధ్యం.. ఇవన్నీ ఆయనను ప్రేక్షకులకు మరింత ఆత్మీయుడిని చేశాయి. నేడు (డిసెంబర్ 13) విక్టరీ వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా, ఆయన సినీ ప్రస్థానం, సాధించిన 'విక్టరీ'ల గురించి తెలుసుకుందాం.వైవిధ్యానికి మారుపేరు. వెంకటేష్ కెరీర్ మొదలైనప్పటి నుంచి ఆయన ఒక్క జానర్‌కే పరిమితం కాకుండా ప్రయోగాలు చేశారు. ఇది ఆయన్ని ప్రత్యేకంగా నిలబెట్టింది. 'ప్రేమ', 'సుందరకాండ', 'చంటి', 'పవిత్ర బంధం', 'సూర్యవంశం' వంటి సినిమాలతో ఆయన తెలుగు ప్రేక్షకులకు 'ఫ్యామిలీ హీరో'గా స్థిరపడ్డారు. ముఖ్యంగా, 'ప్రేమ' సినిమా వచ్చిన 'విక్టరీ' టైటిల్ ఆయన పేరుకు శాశ్వతంగా చేరిపోయింది.'బొబ్బిలి రాజా', 'ఘర్షణ', 'గురు', 'దృశ్యం' వంటి సినిమాలతో యాక్షన్, మాస్ ప్రేక్షకులను కూడా అలరించారు. ప్రతీ పాత్రలో కొత్తదనం చూపించడానికి ఆయన నిరంతరం ప్రయత్నిస్తారు. 'కలిసుందాం రా', 'జెమినీ', 'వసంతం' వంటి సినిమాల్లో భావోద్వేగాలను పలికించిన తీరు%ూ% ఆయన నటనలోని లోతును తెలియజేస్తుంది. ఎలాంటి పాత్రనైనా తన మార్కు నటనతో వెంకీ దాన్ని సులువుగా పండించగలరు.మల్టీస్టారర్స్‌కు కేరాఫ్.వెంకటేష్ సినీ ప్రస్థానంలో మరో ముఖ్యమైన నిర్ణయం మల్టీస్టారర్ చిత్రాలు. కొత్త తరానికి చెందిన హీరోలతో కలిసి నటించడానికి ఆయన ఎప్పుడూ వెనుకాడలేదు. 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు' బుతో కలిసి నటించిన ఈ సినిమా తెలుగు సినిమాకు కొత్త ట్రెండ్‌ను పరిచయం చేసింది. అన్నదమ్ముల అనుబంధాన్ని అద్భుతంగా చూపించింది. 'గోపాల గోపాల', 'ఎఫ్2', 'వెంకీ మామ'.. పవన్ కళ్యాణ్, వరుణ్ తేజ్, నాగ చైతన్య వంటి యువ హీరోలతో కలిసి నటించి, అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించారు. యువ హీరోలకు ఏమాత్రం తీసిపోకుండా, మరింత ఉల్లాసంగా నటించే ఆయన పద్ధతి వల్లే ప్రేక్షకులు ఆయన్ని ముద్దుగా 'వెంకీ మామ' అని పిలుచుకుంటారు.తెరవెనుక.తెరపై ఎంత బిజీగా ఉన్నా, తెరవెనుక వెంకటేష్ జీవితం ప్రశాంతతకు, ఆధ్యాత్మికతకు ప్రతీక. ఆయన నిరాడంబరత, వినయంతో కూడిన వ్యక్తిత్వం ఇండస్ట్రీలో అందరికీ ఆదర్శం. తరచుగా ధ్యానం, యోగా వంటి వాటిని అభ్యసిస్తూ, జీవితంలో సంతృప్తిని, ఆనందాన్ని వెతుక్కునే ఆయన మార్గం అందరికీ స్ఫూర్తిదాయకం. అందుకే, ఆయన 'విక్టరీ' కేవలం సినిమాల విజయాలకు మాత్రమే కాదు, జీవితాన్ని ప్రశాంతంగా గెలవడానికి కూడా చెందు తుంది. మరిన్ని విజయాలు, ఆయురారోగ్యాలతో ముందుకు సాగాలని విక్టరీ వెంకటేష్?కి మనస్ఫూర్తిగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేద్దాం!

# రోషన్ కనకాల మోగ్లీ మూవీ రివ్యూ




పాపులర్ యాంకర్ సుమ నటుడు రాజీవ్ కనకాల కొడుకు రోషన్ హీరోగా నటించిన ఫస్ట్ మూవీ 'బబుల్ గమ్' రెండేళ్ళ క్రితం డిసెంబర్ లోనే రిలీజ్ అయ్యింది. ఇప్పుడూ అతని రెండో సినిమా 'మోగ్లీ' కూడా అదే నెలలో వచ్చింది. 'కలర్ ఫోటో' మూవీతో దర్శకుడి మంచి గుర్తింపు పొందిన నటుడు, రచయిత సందీప్ రాజ్ కూ ఇది రెండో సినిమా! ఇక తమిళంతో పాటు తెలుగులోనూ కొన్ని సినిమాలు డైరెక్ట్ చేసి కేవలం ఫిల్మ్ మేకర్స్ గానే కాదు యాటిట్యూడ్ యాక్టర్ గానూ పేరు తెచ్చుకున్న బండి సరోజ్ కుమార్ 'మోగ్లీ'లో విలన్ గా నటించాడు. దాంతో సహజంగానే అందరి అటెన్షన్ 'మోగ్లీ' మీదకు మళ్ళింది. పైగా 'అఖండ 2' కారణంగా తమ సినిమా విడుదల అయోమయంలో పడిపోయిందంటూ సందీప్ రాజ్, సరోజ్ కుమార్ సోషల్ మీడియాలో చేసిన వ్యాఖ్యలు, ప్రీ రిలీజ్ ఈవెంట్ లో సెన్సార్ బృందంపై చేసిన విమర్శలు కూడా ఈ సినిమాకు మంచి పబ్లిసిటీ తెచ్చిపెట్టాయి. మరి ఈ నేపథ్యంలో వచ్చిన 'మోగ్లీ' ఎలా ఉందో చూద్దాం.అనాథ అయిన మురళీ (రోషన్ కనకాల) అడవిలో పెరుగుతాడు. దానికి దగ్గరలోని పార్వతీపురంలో వాళ్ళంతా అతన్ని మోగ్లీ అని పిలుస్తుంటారు. చనిపోయిన తన తండ్రిలా తానూ పోలీస్ అవ్వాలన్నది మోగ్లీ కోరిక. పార్వతీ పురంలో ఏ సినిమా షూటింగ్ జరగాలన్నా... మోగ్లీ సహకారం తప్పని సరి. ఓ సినిమా షూటింగ్ కూడా అలా మొదలవుతుంది. అందులో డాన్స్ అసిస్టెంట్ గా వచ్చిన జాస్మిన్ (సాక్షి మడోల్కర్) తో తొలిచూపు ప్రేమలో పడిపోతాడు మోగ్లీ. అయితే ఆ సినిమా నిర్మాత సైతం జాస్మిన్ ను ఇష్టపడతాడు. ఆమెను ఎలాగైనా అనుభవించాలనుకుంటాడు. కానీ ట్విస్ట్ ఏమిటంటే... అదే ఊరిలోని ఎస్.ఐ. క్రిస్టోఫర్ నోలన్ (బండి సరోజ్ కుమార్) జాస్మిన్ పై మనసు పడతాడు. ఈ విషయం తెలుసుకున్న మోగ్లీ, జాస్మిన్ అతని నుండి తప్పించుకుని అడవిలోకి పారిపోతారు. అడివిలో ఉన్న ఈ ప్రేమ జంటను నోలన్ ఎలా బయటకు రప్పించాడు? వారిని ఎలాంటి చిత్రహింసలకు గురిచేశాడు? అతను చేసిన పాపాలకు భగవంతుడు నోలన్ కు ఎలాంటి శిక్షవేశాడు? అనేది మిగతా కథ.సహజంగా ఇలాంటి ప్రేమ కథా చిత్రాలు చాలా వరకూ హ్యాపీ ఎండింగ్ తో ఉంటాయి. ఇదీ అలాంటిదే. కాకపోతే హీరోహీరోయిన్లు ప్రేమను దక్కించుకోవడానికి చేసే పోరాటాన్ని కాస్తంత భిన్నంగా ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్ లో చూపించాడు దర్శకుడు సందీప్ రాజ్. హీరోహీరోయిన్ల ను సీతారాములకు ప్రతీకలుగా చూపించడం, హీరోయిన్ పట్ల మోహాన్ని పెంచుకున్న విలన్ ను ఆడవారిని చెరబట్టే రావణాసుడితో పోల్చడం చేశాడు. క్రిటికల్ సిట్యుయేషన్ లో హీరోకు డివైన్ పవర్ సాయం చేసినట్టుగా చూపించాడు. సో... ఈ లవ్ స్టోరీకి చక్కని డివోషనల్ టచ్ ను ఇచ్చి ముగించాడు. విలన్ ను క్రిస్టియన్ గా చూపించిన సందీప్ రాజ్ తెలివిగా హీరో కోసం ప్రాణాలిచ్చే బంటి (హర్ష చెముడు %ఝతీంప్త్రు జష్త్రవఎబఒబ%) పాత్రనూ క్రిస్టియన్ గానే చూపించాడు. దాంతో కథ విషయంలో ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేదు. అయితే దానిని తెరకెక్కించిన విధానం మరీ ప్రిడిక్టబుల్ గా ఉంది. మూవీ ప్రథమార్థం సినిమా నేపథ్యంలో సాగడం, షూటింగ్ లో ఎదురయ్యే ఇబ్బందులు, వాటిని హీరో సాల్వ్ చేయడం బోర్ కొట్టకుండానే సాగిపోయింది. మూగ చెవిటి అమ్మాయితో హీరో ప్రేమలో పడటం... ఆ తర్వాత చిన్నపాటి అపోహలు, ఆపైన అవి తొలగిపోవడం ఎంగేజింగ్ గానే ఉంది. పైగా ఇంటర్వెల్ ముందు హీరోయిన్ కు వచ్చే కష్టాలకు సూత్రధారి ఎవరనేది రివీల్ చేసిన విధానం కూడా బాగుంది. కానీ సెంకడ్ హాఫ్‌లో మోనాటనీ అయిపోయింది. ఎంతసేపు అక్కడక్కడే కథ సాగడంతో ప్రేక్షకుడు నిదానంగా అందులోని పాత్రలలో డిటాచ్ అయిపోవడం మొదలవుతాడు. పోరాట సన్నివేశాల లెగ్తీగా అనిపిస్తాయి. కథ ఎటునుండి ఎటు వెళిపోతోందో అర్థం కాని సమయంలో ఠక్కున క్లయిమాక్స్ లోకి వెళ్ళిపోయి.... చిన్నపాటి డివోషనల్ టచ్ తో ఎండ్ కార్డ్ వేసేశారు. ఆ సన్నివేశాలలో ఫీల్ మిస్ అయ్యింది.తొలి చిత్రం 'బబుల్ గమ్'కు డాన్స్, ఫైట్స్ విషయంలో రోషన్ కనకాల మంచి పేరు వచ్చింది. ఇందులో కాస్తంత పెయిన్ ఉన్న పాత్రను చేసి మెప్పించాడు. అయితే నటుడిగా ఇంకా ఇంప్రూవ్ కావాల్సింది చాలా ఉంది. కాకపోతే నూటికి నూరు శాతం అతను కష్టపడుతున్నాడనేది అర్థమౌతోంది. మూగ చెవిటి అమ్మాయిగా నూతన నటి సాక్షి మడోల్కర్ బాగా చేసింది. కొన్ని చోట్ల క్యూట్ గా బాగుంది. కొన్ని చోట్ల తేలిపోయింది. ఇక విలన్ గా అనుకున్నట్టుగానే బండి సరోజ్ ఇరగ దీశాడు. గొంతు కాస్తంత పీలగా ఉన్నా... ఓకే! అతని ఎంట్రీనే కాదు... ఎండింగ్ సీన్ సైతం బాగుంది. పోలీస్ స్టేషన్ ఫైట్ మేకర్స్ చెప్పినంత కాదు కానీ బాగానే ఉంది. తెలుగు సినిమాకు బండి సరోజ్ రూపంలో ఓ కొత్త విలన్ దొరికాడని అనుకోవచ్చు. హీరోగానే కంటిన్యూ కావాలని అనుకుంటున్న సరోజ్ విలన్ పాత్రలు ఎంత వరకూ యాక్సెప్ట్ చేస్తాడో చూడాలి. ఈ మధ్య కాలంలో వైవా హర్షకు మంచి మంచి పాత్రలు దొరుకుతున్నాయి. అందులో ఇది కూడా ఒకటి. కృష్ణ భగవాన్ (చాలా కాలం తర్వాత తెర మీద కనిపించాడు. తనికెళ్ళ రమణ భార్గవ్ కు మంచి పాత్ర దక్కింది. రియా సుమన్ గెస్ట్ రోల్ చేసింది. అవసరాల శ్రీనివాస్ కనిపించేది కాసేపే అయినా బాగానే చేశాడు. దర్శకుడు సందీప్ రాజ్, 'కలర్ ఫోటో' హీరో సుహాస్ ఇందులో మెరుపులా మెరిశారు. చాలామంది ఆర్టిస్టులు ఇందులో ఉన్నారు. అందరినీ చక్కగానే సందీప్ రాజ్ ఉపయోగించుకున్నాడు.కాలభైరవ సంగీతం, నటరాజ్ మాడిగొండ యాక్షన్, రామ మారుతీ సినిమాటోగ్రఫీ బాగున్నాయి. నిర్మాతలు టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ మేకింగ్ లో ఎక్కడా రాజీ పడలేదు. ఆ విషయం తెర మీద సన్నివేశాలలో కనిపిస్తోంది. ఊహకందే కథ, కథనాల కారణంగా 'మోగ్లీ' ఫర్వాలేదనిపించే స్థాయిలోనే ఉండిపోయింది.

# అందరి ఫోకస్ సంక్రాంతి పైనే



సంక్రాంతి అంటేనే సినిమా పండగ.. ఆ సినిమాలతో బాక్సాఫీస్ బద్ధలుకొట్టి ఏడాదంతా గుర్తుండిపోయే విజయం అందుకోవాలని ట్రై చేస్తుంటారు హీరోలు. అలాగే హీరోయిన్స్ కూడా..! కాకపోతే ఈసారి పండక్కి రాబోయే అన్ని సినిమాల్లో హీరోయిన్లకు ఒకే కష్టాలున్నాయి.. అదే ఫ్లాపులు. అందరికీ హిట్టు కావాలి. మరి వాళ్లెవరు..? అందులో ఎంతమందికి హిట్ రాబోతుంది..?సంక్రాంతి సినిమా అంటే అందరి ఫోకస్ హీరోలపై ఉంటుంది కానీ అక్కడ హీరోయిన్స్ మధ్య పోటీ కూడా బాగానే ఉంటుంది. 2026 పండక్కి కూడా అదే జరగబోతుంది. ముఖ్యంగా ఈసారి రాబోయే హీరోయిన్స్ అంతా ఫ్లాప్స్‌లో ఉన్నారు. సో.. వాళ్లందరికీ హిట్ కీలకం. అందులో అందరికంటే ముందే చెప్పుకోవాల్సింది నయనతార గురించేసంక్రాంతి సినిమా అంటే అందరి ఫోకస్ హీరోలపై ఉంటుంది కానీ అక్కడ హీరోయిన్స్ మధ్య పోటీ కూడా బాగానే ఉంటుంది. 2026 పండక్కి కూడా అదే జరగబోతుంది. ముఖ్యంగా ఈసారి రాబోయే హీరోయిన్స్ అంతా ఫ్లాప్స్‌లో ఉన్నారు. సో.. వాళ్లందరికీ హిట్ కీలకం. అందులో అందరికంటే ముందే చెప్పుకోవాల్సింది నయనతార గురించేగత కొన్నేళ్లలో నయనతారకు తెలుగులో హిట్టే లేదు. సైరా, ఆరడుగుల బుల్లెట్, గాడ్ ఫాదర్.. ఇవేవీ అంచనాలు అందుకోలేదు. దాంతో ఈమె ఆశలన్నీ ఇప్పుడు మన శంకరవరప్రసాద్ గారూపైనే ఉన్నాయి. మరోవైపు మీనాక్షి చౌదరి ఫ్లాపుల్లో లేకపోయినా.. సంక్రాంతికి వస్తున్నాం తర్వాత మరో సినిమా రాలేదు. మళ్లీ పొంగల్‌కే అనగనగా ఒకరాజుతో వస్తున్నారు ఈ గత కొన్నేళ్లలో నయనతారకు తెలుగులో హిట్టే లేదు. సైరా, ఆరడుగుల బుల్లెట్, గాడ్ ఫాదర్.. ఇవేవీ అంచనాలు అందుకోలేదు. దాంతో ఈమె ఆశలన్నీ ఇప్పుడు మన శంకరవరప్రసాద్ గారూపైనే ఉన్నాయి. మరోవైపు మీనాక్షి చౌదరి ఫ్లాపుల్లో లేకపోయినా.. సంక్రాంతికి వస్తున్నాం తర్వాత మరో సినిమా రాలేదు. మళ్లీ పొంగల్‌కే అనగనగా ఒకరాజుతో వస్తున్నారు ఈ బ్యూటీ.పండక్కి పక్కా హిట్టు కొట్టాల్సిన లిస్టులో ఉన్న నెక్ట్స్ హీరోయిన్ నిధి అగర్వాల్. ఇస్మార్ట్ శంకర్ తర్వాత ఈమె నటించిన ఏ సినిమా కూడా ఆడలేదు. ఎన్నో ఆశలు పెట్టుకున్న హరిహర వీరమల్లు సైతం నిరాశ పరిచింది. రాజా సాబ్‌లో ప్రభాస్‌తో జోడీ కట్టారు ఈ బ్యూటీ. దీనిపైనే నిధి ఆశలన్నీ ఉన్నాయి. ఇదే సినిమాతో మాళవిక మోహనన్ సైతం తెలుగులో హిట్ కొట్టాలని చూస్తున్నారు.పండక్కి పక్కా హిట్టు కొట్టాల్సిన లిస్టులో ఉన్న నెక్ట్స్ హీరోయిన్ నిధి అగర్వాల్. కూడా ఆడలేదు. ఎన్నో ఆశలు పెట్టుకున్న హరిహర వీరమల్లు సైతం నిరాశ పరిచింది. రాజా సాబ్‌లో ప్రభాస్‌తో జోడీ కట్టారు ఈ బ్యూటీ. దీనిపైనే నిధి ఆశలన్నీ ఉన్నాయి. ఇదే సినిమాతో మాళవిక మోహనన్ సైతం తెలుగులో హిట్ కొట్టాలని చూస్తున్నారు.ఇక ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతీ సైతం సంక్రాంతిపైనే ఆశలు పెట్టుకున్నారు. నా సామిరంగాతో మంచి హిట్ కొట్టిన ఆషికా.. ఆ తర్వాత మళ్లీ కనబడలేదు. ప్రస్తుతం రవితేజతో భర్త మహాశయులకు విజ్ఞప్తి సినిమాలో నటిస్తున్నారు ఈ బ్యూటీ. ఇక డింపుల్ సైతం ఫస్ట్ హిట్ కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. మరి ఈ పండక్కి వీళ్లలో ఎవర్ని విజయం వరిస్తుందో చూడాలిఇక ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతీ సైతం సంక్రాంతిపైనే ఆశలు పెట్టుకున్నారు. నా సామిరంగాతో మంచి హిట్ కొట్టిన ఆషికా.. ఆ తర్వాత మళ్లీ కనబడలేదు. ప్రస్తుతం రవితేజతో భర్త మహాశయులకు విజ్ఞప్తి సినిమాలో నటిస్తున్నారు ఈ బ్యూటీ. ఇక డింపుల్ సైతం ఫస్ట్ హిట్ కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. మరి ఈ పండక్కి వీళ్లలో ఎవర్ని విజయం వరిస్తుందో చూడాలి.

# షాకింగ్ డెసిషన్ తీసుకున్న తనూజ
# కన్నీళ్లు పెట్టుకున్న భరణి

బిగ్ బాస్ తెలుగు 9వ సీజన్‌లో 96వ రోజు ఎపిసోడ్ ఆసక్తికర మలుపులతో సాగింది. షో ప్రారంభంలోనే భావోద్వేగ క్షణాలు చోటు చేసుకున్నాయి. ఇమ్మాన్యుయేల్ తనను దూరం పెడుతున్నాడని సంజన బాధపడగా, తనూజ మునుపటిలా తనతో ఉండడం లేదంటూ భరణి ఎమోషనల్ అయ్యాడు. లీడర్ బోర్డులో అతి తక్కువ పాయింట్స్‌తో బాటమ్‌లో ఉన్న భరణికి నెక్ట్స్ యుద్ధంలో పాల్గొనే అవకాశం లేదని బిగ్ బాస్ ప్రకటించారు. దీంతో తన వద్ద ఉన్న పాయింట్స్‌లో సగం వేరొకరికి ఇవ్వాల్సి రావడంతో, భరణి తన పాయింట్స్‌ను తనూజకు ఇవ్వాలని నిర్ణయించుకున్నాడు. ఈ విషయాన్ని బిగ్ బాస్‌కు చెబుతూ భరణి కన్నీళ్లపర్యంతమయ్యాడు. తనూజ తనకు దూరమవుతున్నప్పటికీ కనీసం తాను ఆమెకు సపోర్ట్‌గా ఉండాలని భావిస్తున్నట్లు భరణి చెప్పాడు.ఆ తర్వాత సంజన, ఇమ్మాన్యుయేల్, తనూజల మధ్య 'కీ టు సక్సెస్' టాస్క్ నిర్వహించారు. స్విమ్మింగ్ పూల్‌లో ఉన్న వస్తువులను కీతో ఓపెన్ చేసి తమ తమ రంగుల వస్తువులను తీసుకొచ్చి బోర్డులో అమర్చాల్సి ఉంటుంది. ఈ టాస్క్‌లో ముగ్గురూ పోటీ పడ్డారు. ఒకరినొకరు లాక్కోవడంతో వాగ్వాదం చోటు చేసుకుంది. బజర్ మోగే సమయానికి ఇమ్మాన్యుయేల్ తన వస్తువులను కాపాడుకోగా, భరణి అతడినే విజేతగా ప్రకటించాడు. దీనితో సంజన తీవ్ర అసహనానికి గురై బాటిల్‌ను కింద పడేసి ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇమ్మాన్యుయేల్ తనను టార్గెట్ చేస్తున్నారని సంజన ఆరోపించగా, ఇమ్మాన్యుయేల్ తిరిగి వాగ్వాదానికి దిగాడు. తనను ప్రేక్షకులకు ఏ విధంగా చూపించాలనుకుంటున్నారో అర్థం కావడం లేదని, తాను కూడా మనిషినేనని, ఇలాంటి పరిస్థితులు భరించలేనని చెబుతూ భావోద్వేగానికి లోనయ్యాడు.తర్వాత ఇమ్మాన్యుయేల్, సంజన మధ్య బెలూన్స్ టాస్క్ జరగగా, ఇందులో ఇమ్మాన్యుయేల్ విజయం సాధించాడు. అనంతరం ఇమ్మాన్యుయేల్,



సంజన, తనూజ మధ్య సాండ్ టాస్క్ నిర్వహించారు. బిగ్ బాస్ చెప్పిన నిబంధనల ప్రకారం ఇసుక బస్తాలను త్రాసులో వేసి, ఫ్లాగ్‌ను ముందుగా అందుకున్నవారే విజేతలు. ఈ టాస్క్‌లో తనూజ విజయం సాధించి లీడర్ బోర్డులో టాప్ పొజిషన్‌కు చేరుకుంది. అయితే చివర్లో బిగ్ బాస్ పెద్ద ట్విస్ట్ ఇచ్చారు. టాప్ పాయింట్స్‌లో ఉన్న తనూజకు ఫైనలిస్ట్ అయ్యే అవకాశం ఉందని తెలిపారు. కానీ ఆ అవకాశం పొందాలంటే తన వద్ద ఉన్న పాయింట్స్‌ను ప్రైజ్ మనీ నుంచి తగ్గించాల్సి ఉంటుందని చెప్పారు. లేకపోతే నామినేషన్స్‌లో ఉండి ఆడియన్స్ నిర్ణయాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ఆప్షన్‌ను ఆలోచించిన తనూజ, పాయింట్స్ ఉపయోగించి ఫైనలిస్ట్ అవ్వకుండా, నామినేషన్స్‌లోనే ఉండి ప్రేక్షకుల తీర్పును ఎదుర్కోవాలని నిర్ణయించుకుంది. దీంతో 96వ రోజు ఎపిసోడ్ ఉత్కంఠభరితంగా ముగిసింది.

# మెగా అభిమానులకు డబుల్ ధమాకా

మెగా అభిమానులకు నేడు నిజంగా(డిసెంబర్ 13) పండగ వాతావరణం నెలకొంది. మెగాస్టార్ చిరంజీవి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన భారీ చిత్రాల నుంచి ఒకే రోజు కీలక అప్‌డేట్స్ రాబోతుండటంతో అభిమానుల్లో ఉత్సాహం పతాక స్థాయికి చేరింది. ఈ రెండు సర్‌ప్రైజ్‌ల కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.అనిల్ రావిపూడి దర్శక త్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'మన శంకర వరప్రసాద్ గారు' షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. సంక్రాంతి 2026 రిలీజ్ లక్ష్యంగా తెరకెక్కుతున్న ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన రెండు పాటలకు అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ నేపథ్యంలో, అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సినిమా రిలీజ్ డేట్‌ను చిత్ర యూనిట్ నేడు అధికారికంగా ప్రకటించనుంది. సాయంత్రం 5 గంటలకు జరగనున్న గ్రాండ్ ప్రెస్ మీట్‌లో ఈ డేట్‌ను వెల్లడించనున్నారు. అలాగే ఈ చిత్రం నుంచి ఇది తొలి అవుట్‌డోర్ ప్రమోషనల్ కార్యక్రమం కావడం విశేషం. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించిన ఈ సినిమాలోని ఫస్ట్ సింగిల్ 'దేఖ్‌లేంగే సాలా' ఫుల్ వెర్షన్‌ను నేటి సాయంత్రం 5:30 గంటలకు గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. రాజమండ్రి సమీప ంలోని సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ వేదికగా




ఈ సాంగ్ లాంచ్ ఈవెంట్ జరగనుంది. 'గబ్బర్ సింగ్' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత మళ్లీ కలిసిన ఈ సక్సెస్‌ఫుల్ కాంబినేషన్ నుంచి మరో సెన్సేషన్ ఖాయమనే అంచనాలు మెగా ఫ్యాన్స్‌లో భారీగా ఉన్నాయి.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794